
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 30, జనవరి 2025 | 16 పేజీలు



## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ
- సిబ్బంది వివరాలు పౌర సేవల వివరాలు సేకరణ

8వ పేజీలో...


# రుణమాఫీ కోసం నిరీక్షణ

- రెండు లక్షలు లోపు, పైగా రుణాలు తీసుకున్న రైతుల ఎదురుచూపులు
- మాఫీపై ఆందోళన
- స్పష్టత ఇవ్వని ప్రభుత్వం
- ఆందోళనలు చేపడుతున్న ప్రతిపక్ష పార్టీలు
- మాఫీ చేయాలని రైతుల డిమాండ్

ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు పూర్తిస్థాయిలో అమలు జరగడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గృహ జ్యోతి పథకంలో కూడా అర్హులకు సైతం విద్యుత్తు బిల్లులు వస్తున్నాయి. మండల పరిషత్తు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అర్హత ఉండి కూడా నెలవారీగా విద్యుత్ బిల్లు చెల్లించాల్సి వస్తుందని తమకు జీరో బిల్లులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే 2024 ఆగస్టు 15 లోపు 2 లక్షల రూపాయల లోపు రుణం తీసుకున్న వారి రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని రైతులు విమర్శిస్తున్నారు. ఒకవైపు రైతులు మరోవైపు ప్రతిపక్ష పార్టీలు ఆందోళనలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఈనెల 28న నల్లగొండలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై రైతు మహా ధర్నా కార్యక్రమం నిర్వహించిన సంగతి తెలిసిందే.

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

2 లో..





# గురువు స్థితి గతులు తెలిసిన గురువు

- గురు దేవో భవ అనే సత్యాన్ని గ్రహించిన జ్ఞాని
- దేశ భవిష్యత్ గురువు చేతుల్లో ఉంది అని నమ్మిన వ్యక్తి
- గురువు సంతోషంగా ఉంటేనే సమాజం బాగుంటుంది అన్న మనిషి
- అనతికాలంలోనే కూడాను చదివిన వ్యక్తి
- సుందర్ రాజ్ కుటుంబం రాజకీయ నేపథ్యం..
- కానీ గురువును నమ్మిన వ్యక్తి

నల్లగొండ ప్రతినిధి, (ప్రభాతవార్త)

గురువుల స్థితి గతులు తెలిసిన గురువు.దేశ భవిష్యత్ గురువుల చేతుల్లో ఉంటుంది అని నమ్మిన వ్యక్తి.

2 లో..

## ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్!

- -ఏర్పాట్లను పూర్తి చేస్తున్న అధికార యంత్రాంగం
- -బ్యాలెట్ పేపర్ల ముద్రణ పూర్తి
- -ఎన్నికల నిర్వహణ సామాగ్రి కొనుగోలుపై ఏర్పాట్లు పూర్తి
- -ఆశావాహుల్లో రిజర్వేషన్‌ల టెన్షన్

భువనగిరి, ప్రభాతవార్త :

గత సంవత్సర కాలంగా అధికారుల చేతిలోకి వెళ్ళిన పాలనకు చెక్‌పెట్టి ఎన్నికల నిర్వహణకు ఫిబ్రవరి నెలలో నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అవకాశం పుష్కలంగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం బుధవారం రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. కొంతమంది మంత్రులు తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు వెళ్ళాలని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళగా సర్పంచ్ ఎన్నికల వైపే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆసక్తి

2 లో..



## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులలో సిజేరియన్‌ల సంఖ్య తగ్గించాలి

వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్

వివరాలు 8 లో..



# రుణమాఫీ కోసం నిరీక్షణ

(మొదటి పేజీ తరువాయి..)

రైతు భరోసా పైకం తగ్గించిందని రెండు లక్షల రూపాయల రుణమాఫీ అర్హులైన ఎంతో మంది రైతులకు వర్తించలేదని మహా ధర్నాలో మాజీ మంత్రి రాష్ట్ర భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు ప్రభుత్వం పై విమర్శలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వము పథకాలను ప్రవేశపెట్టి పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందని విమర్శించారు. పెద్ద ఎత్తున ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఇకముందు రైతుల సమస్యలపై మరిన్ని పోరాటాలు చేస్తామని కేటీఆర్ అన్నారు. ఈ క్రమంలోనే రెండు లక్షల రూపాయలు లోపు రుణం తీసుకున్న రైతులు సూర్యాపేట జిల్లాలో ఎంతోమంది ఉన్నారు. కొందరికి రుణమాఫీ వర్తించలేదు. వర్తించని వారిలో రెండు లక్షల లోపు, పైగా రుణాలు తీసుకున్న రైతులు ఉన్నారు. గత ఆగస్టు నుంచి నాలుగు విడతలుగా రుణమాఫీ చేశారు. కానీ జిల్లాలో మరో 15 వేల మంది రైతులు రుణమాఫీకి దూరంగానే ఉన్నారు. రెండు లక్షల లోపు రుణాలు తీసుకున్న రైతుల రుణాల మాఫీకి ప్రభుత్వము మార్గదర్శకాలు జారీ చేసింది. కానీ రెండు లక్షలకు పైగా రుణాలు తీసుకున్న రైతులకు మాఫీకి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేయలేదు. దీంతో రైతులు నిరీక్షిస్తున్నారు. సంవత్సర కాలంగా మార్గదర్శకాలు జారీ చేయకపోవడం పట్ల ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వము రెండు లక్షల పైబడి రుణాలు తీసుకున్న వారంతా వడ్డీ చెల్లిస్తే మాఫీ అవుతుందని ప్రకటించినప్పటికీ నేటికీ అమలుకు నోచుకోవడం లేదు. రుణమాఫీ చేయకుండానే మరో నాలుగు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుండడంతో రుణమాఫీపై రైతులు ఆశలు వదులుకున్నారు. ప్రభుత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 1,40,000 మంది రైతులు రుణాలు తీసుకున్నట్లు అధికారులు నిర్ణయించారు. ఇప్పటివరకు నాలుగు విడతల్లో 95,350 మంది రైతుల రుణమాఫీ జరిగినట్లు అధికారులు తెలిపారు.14, 600 మంది రైతులకు పలు కారణాల కారణంగా రుణమాఫీ చేయలేదు. రెండు లక్షలకు పైగా రుణాలు తీసుకున్న వారు 30 వేల మంది రైతులు ఉన్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. సూర్యాపేట జిల్లాలో మొదటి విడతలో 56,217 మంది రైతులకు రుణమాఫీ కాగా రెండో విడతలో 26,376 మంది రైతులకు రుణమాఫీ అయింది. మూడో విడతలో 12,757 మంది, నాలుగో విడతలో 15,009 మంది రైతులకు రుణమాఫీ జరిగింది. మరో 14,600 మంది రైతులకు రుణమాఫీ కావలసి ఉంది. వీరంతా కొంతకాలంగా రుణమాఫీ కై ఎదురుచూస్తున్నారు. రెండు లక్షలకు పైగా రుణాలు తీసుకున్నా రైతులు కూడా ఏమి పాలు పోక ప్రభుత్వం నిర్ణయం కోసం వేచి చూస్తున్నారు. వడ్డీ చెల్లించినప్పటికీ రుణమాఫీ జరుగుతుందా అనే సందేహం రైతుల నుండి వ్యక్తం అవుతుంది. రైతుల సంక్షేమమే ప్రభుత్వ చేయమని రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసి తీరుతామని ప్రకటించిన ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ఒకవైపు రైతులు మరోవైపు ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. అమలు కాని హామీలు ఎందుకు ఇవ్వాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా మొదటి విడతగా ప్రభుత్వము ప్రతిష్టాత్మకమైన నాలుగు పథకాలను కేవలము ఎంపిక చేసిన గ్రామాలలో మాత్రమే అమలు చేస్తుంది. దీంతో మిగిలిన గ్రామాల ప్రజల నుండి వ్యతిరేకత ప్రారంభమైంది. ప్రభుత్వము ప్రస్తుతం ఎంపిక చేసిన గ్రామాల వరకే పథకాలను పరిమితం చేసే అవకాశం ఉందని పలువురు విమర్శిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల స్టంట్ గా మరికొందరు అభిప్రాయపడుతున్నారు. రైతు భరోసా విషయంలో ప్రభుత్వము విఫలమైందని పలువురు రైతులు ప్రతిపక్ష పార్టీల నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రెండు మూడు రోజుల్లో వచ్చే అవకాశం ఉండడంతో గ్రామాల్లో రాజకీయ పార్టీల నాయకుల హడావుడి మొదలైంది. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి లబ్ధి పొందేందుకు ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నిస్తుండగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఎన్నికల్లో అధిపత్యాన్ని నిలుపుకునేందుకు అధికార పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతుంది. రైతు భరోసాను రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం కష్టమేనని భారత రాష్ట్ర సమితి నాయకులు బాహాటంగా విమర్శిస్తున్నారు. పైకాన్ని తగ్గించిన ప్రభుత్వం సమర్థవంతంగా ఎలా అమలు చేస్తుందని అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి అయ్యేంతవరకు ఈ పథకాలు కొనసాగుతాయని ఆ తర్వాత ప్రజలకు మొండి చేయి చూపటం ఖాయమని ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. రుణమాఫీ విషయమై ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరిన్ని పోరాటాలు చేసేందుకు రాజకీయ పక్షాలు సిద్ధమవుతున్నాయి.

# ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ !

(మొదటి పేజీ తరువాయి..)

కనపరిచినట్లు విశ్వసనీయంగా తెలిసింది. సర్పంచ్ ఎన్నికలు లేకపోవడంతో గ్రామాల్లో పాలక హస్తవ్యస్తంగా మారడంతో పాటు గ్రామీణ ప్రాంతంలోని పల్లె ప్రజానీకానికి ఆశించిన స్థాయిలో సేవలు కరువు అవుతుండడంతో ప్రభుత్వంపై రోజు రోజుకు వ్యతిరేకత పెరుగుతుండడంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామపంచాయతీలకు విడుదల చేయాల్సిన నిధులు నిలిచిపోయాయని, తొలుత గ్రామపంచాయతీ ఎన్నికలే నిర్వహించాలని, అందుకు అవసరమైన కసరత్తును పూర్తి చేయాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల కమీషన్‌కు మౌఖికంగా సూచించినట్లు సమాచారం. ఇప్పటికే గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా సర్పంచ్, వార్డుసభ్యులకు సంబంధించిన గుర్తుల ముద్రణను పూర్తి చేయాలని జిల్లా స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ కావడంతో ఇటీవల బ్యాలెట్ ముద్రణ ప్రక్రియ సైతం పూర్తి చేశారు. ఇటీవల ప్రతి పోలింగ్ కేంద్రం నిర్వహణకు కావాల్సిన సామాగ్రిని కొనుగోలు చేయాలంటూ జిల్లా పంచాయతీ అధికారులకు ఈ నెల 3న ఎన్నికల కమీషన్ నుంచి స్పష్టమైన ఆదేశాలు అందడంతో ఎన్నికల నిర్వహణ సామాగ్రిని ఖరీదు చేసేందుకు సమాయత్తం అవుతున్నారు. దీంతో గత సంవత్సరం ఫిబ్రవరి 2 నుంచి గ్రామపంచాయతీ పరిపాలన ప్రత్యేక అధికారుల చేతులకు వెళ్ళింది. ఇదిలా ఉండగా ... ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 17,049 గ్రామపంచాయతీలకు, 71 జడ్పీటీసీలకు, 762 ఎంపీటీసీ స్థానాలతో పాటు 19 మున్సిపాలిటీల్లోని పాలన వ్యవస్థ అధికారుల చేతిల్లోకి వెళ్ళింది. క్షేత్రస్థాయిలోని స్థానిక సంస్థలన్ని అధికారుల చేతుల్లో ఉండడంతో ప్రజలు ఆశించిన స్థాయిలో సేవలు పొందకపోతుండడంతో రోజురోజుకు వ్యతిరేకతత పెరుగుతుందని ఇంటెలిజెన్స్ వ్యవస్థల ద్వారా సమాచారం అందుకున్న ప్రభుత్వం సాధ్యమైనంత త్వరగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అడుగులు వేయాలని, ఆ దిశగా కసరత్తునుపూర్తి చేయాలంటూ ప్రభుత్వం ఆదేశించిన ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు జిల్లా అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలను జారీ చేస్తుండడంతో పిబ్రవరి నెలలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీ, 235 ఎంపీటీసీ, 23 జడ్పీటీసీ, 5 మున్సిపల్ చైర్మన్‌లతో పాటు 141 కౌన్సిలర్‌లకు, నల్గొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీల్లో 350 ఎంపీటీసీ స్థానాల్లో 31 జడ్పీటీసీ స్థానాల్లో, 8 మున్సిపల్ చైర్మన్ స్థానాలతో పాటు 171 మున్సిపల్ స్థానాలకు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీ స్థానాలకు, 177 ఎంపీటీసీ స్థానాలకు, 17 జడ్పీటీసీ స్థానాలకు, 6 మున్సిపల్ చైర్మన్ స్థానాలకు 104 మున్సిపల్ కౌన్సిలర్ స్థానాలకు దశల వారీగా ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లాల అధికార యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసేందుకు వేగం పెంచారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 3712 గ్రామపంచాయతీ వార్డులకు ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం అందుకు సంబంధించిన బ్యాలెట్ పేపర్లను ముద్రణ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఏది ఏమైనప్పటికి స్థానిక సంస్థల ఎన్నికలను త్వరలోనే పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తుండడంతో అందుకు సంబంధించిన నిర్వహణ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పూర్తి చేసే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమయ్యారు. మంగళవారం జిల్లా పంచాయతీ అధికారులు ఈ నెల 3న రాష్ట్ర ఎన్నికల అధికారుల నుంచి అందిన ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల నిర్వహణలో భాగంగా కావాల్సిన సామాగ్రిని ఖరీదు చేసేందుకు విధి విధానాలను రూపొందించే కార్యక్రమంలో నిమగ్నమాయ్యారు. ఇదిలా ఉండగా సర్పంచ్, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపల్ కార్పొరేషన్‌ల సేవలు ప్రత్యేక అధికారుల చేతులకు వెళ్లడంతో గ్రామీణ పరిపాలన వ్యవస్థ గాడి తప్పుతున్న వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఆశావాహుల్లో రిజర్వేషన్‌ల ప్రకటనపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది..



# గురువు స్థితి గతులు తెలిసిన గురువు

(మొదటి పేజీ తరువాయి..)



గురుదేవో భవ అనే సత్యాన్ని గ్రహించిన వ్యక్తి .గురువు సంతోషంగా ఉంటేనే సమాజం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందు తుంది అనే విషయం తెలుసుకున్న మహా మనిషి. సుందర్ రాజ్ ది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం అయినప్పటికీ గురువు లు అంటే గౌరవం ఉన్న వ్యక్తి. రాబోయే టీచర్స్ ఏం ఎల్ సి ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయడానికి సిద్ధం అయ్యారు. ఈ సందర్భంగా ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ గురువులపై తనకు ఉన్న గౌరవం ,వారి స్థితి గతులు పై వారికి కావలిసి అవసరాల దృష్ట్యా ఆయన మాట్లాడారు. టీచర్ కు ఆర్థిక స్వే చ్ఛఉపాధ్యాయుడు ఆర్థికంగా బలోపేతం గా ఉంటేనే తరగతి గదిలో విద్యార్థులకు సరిగ్గా బోధన జరుగుతుంది అన్నాడు. దేశానికి కావల్సిన సై నికులను, దేశాన్ని పాలించే నాయకులను , ఒక డాక్టర్, ఒక సై ంటిస్ట్ ను తయారు చేయగలుగుతారు. తరగతి గదిలో విద్యార్థులకు సరిగ్గా బోధన చేయాలంటే ముందుగా టీచర్ ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి అన్నారు. పాత పెన్షన్ విధానం మళ్ళీ అమలుకు నోచు కోవాలి .. పాత పెన్షన్ విధానం తో కుటుంబ భద్రత వుంటుందన్నారు. రిటైర్ అయ్యాక స్వేచ్ఛగా బతక వచ్చేనే నమ్మకం కల్గుతుంది అన్నారు.తన పిల్లల భవిష్యత్ కు ప్రణాళికలు రూపొందించింది ధైర్యం గా ఉద్యోగ బాధ్యత నిర్వర్తించే అవకాశం ఉంది అని అన్నారు. రైల్వేస్ లో ఉచిత ప్రయాణం ప్రతి టీచర్ కు రైల్వే లో ఉచిత ప్రయాణం చేసేటట్టు చట్టం తీసుక రావాలి అన్నారు. వేరే ఉద్యోగులకు ఉచిత ప్రయాణం మాదిరిగా టీచర్ కూడా ప్రయాణం చేసేటట్లు పాస్ లు మంజూరు చేయాలని అన్నారు.. టీచర్స్ గ్రేటెడ్ కమ్యూనిటీ సైనికులకు ఏవిధంగా అయితే అందరూ ఒకే చోట వుండి అన్ని అక్కడే సమకూరే విధంగా ఒక గ్రేటెడ్ కమ్యూనిటీ మాదిరిగా టీచర్స్ కమ్యూనిటినీ ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలన్నారు. ఏ అవసరం ఉన్న అక్కడే సమకూరే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అందరికీ ఒకే వేతనం.. ఒకే డి ఎస్ సి ద్వారా టీచర్ రిక్రూట్ మెంట్ చేసుకొని రక రకాల పద్ధతుల్లో విధుల్లోకి తీసుకోవడం సరి కాదు అన్నారు. ఉచిత ఆరోగ్య బీమా టీచర్ కు ఆరోగ్య బీమా పాలసీ సెపరేట్ గా ఉండాలి అన్నారు. ఉపాధ్యాయుడు ఆరోగ్యంగా ఉంటేనే తరగతి గదిలో విద్యార్థులకు సరిగ్గా బోధన చేయగలుగుతారు. వైద్యం ఆర్థిక బారం కాకూడదు అన్నారు. ..కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ గా .. సుందర్ రాజ్... కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ గా చేసింది కొంత కాలం అయిన వరంగల్ మహ నగరాన్ని మొత్తం చదివాడు.. వరంగల్ నగరం సుందరీకరణ ,యువతకు ఉద్యోగావకాశాలు,మధ్య తరగతి ఉద్యోగులకు ఒక మంచి ఇంటి కల ప్రణాళిక, తదితర అంశాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేశాడు. ఉన్న కాస్త కొంత సమయం లో నగరం అభివృద్ధి కె అరట పడ్డాడు. ప్రస్తుతం ఆయన ప్రణాళికలు కొంత తాత్కాలికంగా వాయిదా పడిన,సాధ్యమైనంత ఎక్కువగా అధికారులకు సూచనలు చేస్తున్నారు. ఇసుక ప్రాంతం దుబాయ్ నేడు ప్రపంచ యాత్రికులను ఆకర్షించింది అలాంటిది వరంగల్ నేచురల్ సోర్సు ఉన్న ప్రదేశం, హిస్టారికల్ ప్రాంతం . ఎంతో అభివృద్ధి చేయచ్చు అన్నారు. ప్రపంచ పర్యాటకుల్ని ఆకర్షించే విధంగా చేయచ్చు అన్నారు. కొంత కాలం పాటు పని చేసిన నాకు టీచర్స్ ఏం ఎల్ సి ఎన్నికల్లో గెలిస్తే టీచర్ ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయి అని అన్నారు. గతంలో టీచర్ గా ఉన్న వారికి ప్రాధాన్యత ఇచ్చారు.ఇప్పుడు టీచర్ స్థితి గతులు తెలిసిన గురువు ను నేనూ ,నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అని వార్త దినపత్రిక తో తన అనుభవాలను పంచుకున్నారు.

# హత్య కేసును చేదించిన పోలీసులు

**నేరాలు-దారుణాలు**

### ఆరుగురు నిందితుల అరెస్టు
### ఎర్టీగా కారు, ఒక కత్తి, 5 సెల్ ఫోన్ లు స్వాధీనం
### కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)** ఈనెల 26న సూర్యాపేట మండల పరిధిలో చోటు చేసుకున్న పరువు హత్యకు సంబంధించి కేసు వివరాలను బుధవారం ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. హత్యకు గురైన వ్యక్తి తండ్రి ఫిర్యాదు మేరకు దీనిపై సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ లో హత్య కేసు, శీది శీగి యట్రాసిటీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి హత్యకు పాల్పడిన, హత్యతో సమభందం ఉన్న 6 గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం కేసు వివరాలు ఇలా ఉన్నాయి. చనిపోయిన కృష్ణకు ఇంటర్ క్యాస్ట్ వివాహం జరిగినది దీనిపై ఇరు కుటుంభాలకు కౌన్సిలింగ్ ఇచ్చారు, సూర్యాపేట పట్టణంలో నివాసం ఉంటున్నాడు. కలిసి ఉంటాం అని చెప్పారు. అమ్మాయి తరుపు కుటుంభ సబ్యులు మనసులో పెట్టుకుని ఉన్నారు, ఏదైనా చేయాలని ప్లాన్ ప్రకారం హత్యచేశారు. సోదరులైన కోట్ల నవీన్, వంశీ, ఇద్దరు స్నేహితుడైన బైరు మహేష్ తో కలిసి హత్య చేసినారు. దీనిలో అమ్మాయి సోదరులైన కోట్ల నవీన్, వంశీ, తండ్రి సైదులు, నాయనమ్మ, స్నేహితుడైన మహేష్, సాయి చరణ్ లను అరెస్ట్ చేయడం జరిగినది. దీనిలో ఇంకా ఎవరైనా ఉంటే దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటాం అని ఎస్పీ అన్నారు. ఇలాంటి వాటికి ఎవ్వరూ పాల్పడవద్దు, ప్రేమ వివాహాలు, కులాంతర వివాహాల చేసుకుంటే పోలీసు వద్దకు రావాలి, ఎవరినుండైనా ఇబ్బంది పెట్టె వారు ఉంటే పోలీసుకు సంచారం ఇస్తే చర్యలు తీసుకుంటాం, ఇలాంటి చర్యల వల్ల జైలుకు వెళ్లాల్సి వస్తుంది అని ఎస్పీ అన్నారు. హత్యకు గురైన కృష్ణ, పిల్లలమర్రి గ్రామానికి చెందిన కోట్ల నవీన్ కు పరిచయం ఉంది కృష్ణ తరచూ నవీన్ కొరకు నవిన్ ఇంటికి వెళ్ళేవాడు. ఈ క్రమములో నవీన్ చెల్లెలు అయిన భార్గవి, బంటి ప్రేమించుకున్నారు. భార్గవి కుటుంబ సబ్యులు వీరి ప్రేమను అంగీకరించలేదు. వడ్లకొండ కృష్ణ, మాల బంటి ఏడు ఆగస్టు 2024 న భార్గవి కుటుంబ సబ్యులకు తెలియకుండా వివాహము చేసుకున్నాడు. ఈ వివాహము వారికి ఇష్టం లేదు. వంశీ స్నేహితుడైన బైరు మహేష్ తో మాల బంటి తరచూ మాట్లాడుచుండేవాడు. కోట్ల నవీన్, అతని తమ్ముడు వంశీ లు మహేశ్ తో మాల బంటి, మమ్ములను నమ్మించి మా చెల్లెలును పెళ్లి చేసుకున్నాడు, మాల బంటిని ఎలాగైనా చంపాలని, వారికి సహకరించమని కోరగా బైరు మహేశ్ అందుకు అంగీకరించినాడు. పాత సూర్యాపేట లో వారి బంధువుల ఇంటి వద్దకు తీసుకొని వెళ్ళి ఒక ఇంటిముందు ఆపి, నవీన్ వెళ్ళి వారి నాయనమ్మ బుచ్చమ్మను తీసుకొని వచ్చి బంటి శవాన్ని చూయించినారు. నవీన్ నల్గొండలో ఉన్న తన ఫ్రెండ్ సాయి చరణ్ వద్దకు వెళ్ళి శవాన్ని చూపిచ్చి వద్దాము అని అదే కారులో నల్లగొండకు వెళ్ళినారు. దేవరకొండ రోడ్డులో ఉన్న చరణ్ ఇంటికి వెళ్ళారు, నవీన్ చరణ్ ను కారు వద్దకు తీసుకొని వచ్చి నవిన్ కారులో ఉన్న బంటి శవము మూటను చూపించి. నవిన్ బంటిని చంపి మూట కట్టుకొని వచ్చినాము అని సాయిచరణ్ కు చెప్పినాడు వెంటనే చరణ్ భయంతో కారు దిగి వెళ్ళినాడు. అక్కడి నుండి తిరిగి సూర్యాపేటకు వచ్చుటకు వెళ్ళిన దారిలోనే పాత సూర్యాపేటకు వెళ్ళి నవీన్ నాయనమ్మ కోట్ల బుచ్చమ్మను, వంశిని లేపి, వంశీ బంటి స్కూటటర్ తీసుకొని కారు వెనుక నుండి రాగా మళ్ళీ పిల్లలమర్రి గ్రామ శివారులో గల చెర్వు కట్ట చివరలో మూసి కెనాల్ ప్రక్కన బంటి శవమును కారు నుండి దించి, అక్కడ బస్తాలో నుండి బంటి శవమును తీసి అక్కడ పెట్టి, శవము ప్రక్కన స్కూటర్ పెట్టినారు. మూట విప్పిన బస్తా మరియు కట్టిన తాడు కారులో వేసుకొని తిరిగి ముగ్గురము కారులో పాత సూర్యాపేట వెల్లుచు బాలేంల దగ్గరలోని ఎస్సారెస్పీ కాల్వలో బస్తా, తాడు లు వేసినారు అక్కడి నుండి పాత సూర్యాపేటకు వెళ్ళి అక్కడ కోట్ల బుచ్చమ్మ ఉన్న వారి బందువు ఇంట్లో ముగ్గురు పడుకున్నారు. తరువాత అక్కడి నుండి కారులో మహేష్, నవిన్, వంశీలము హైద్రాబాద్ కు వెళ్ళి అక్కడ ఉండి 28 వ తేది రాత్రి పిల్లలమర్రిలోని నవీన్ ఇంటికి రావడంతో పట్టుకున్నట్లు ఎస్పీ తెలిపారు. విలేకరుల సమావేశంలో డిఎస్పి రవి, సీఐ రాజశేఖర్, ఎస్సై బాలు నాయక్ పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్సు ఢీ కొని వ్యక్తి కి గాయాలు

*హుజూర్ నగర్ రూరల్, జనవరి29, ప్రభాతవార్త:*



ఆర్టీసీ బస్సు ఢీకొని బైక్పై వెళ్తున్న ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలం లోని గోపాలపురం శివారులో బుధవారం జరిగింది . పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గరిడేపల్లి మండలం కోనాయిగూడెం గ్రామానికి చెందిన సారెడ్డి వెంకట్ రెడ్డి తన పొలంలోని కరంటు మోటారు హుజూర్ నగర్ లో రిపేరు చేయించుకుని తిరిగి ఇంటికి వెళుతుండగా గోపాలపురం శివారులోని ట్రక్ లే బే వద్ద మణుగూరు డిపోకు చెందిన ఎక్స్ ప్రెస్ బస్సు వెంకట్ రెడ్డి నడుపుతున్న బైకు ను వెనుక నుంచి బలంగా డీకొట్టింది . దీంతో వెంకట్ రెడ్డి కి తలకు కాళ్ళకు ,చేతులకు తీవ్రగాయా లయ్యాయి . స్థానికులు 108 కి సమాచారం ఇచ్చి అంబులెన్స్ లో హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రాధమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కోదాడ కు తరలించారు. బాధుతుడు వెంకట్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ జి ముత్తయ్య తెలిపారు. కాగా బైకు ప్రమాదం కన్నా ముందు మరో లారీని కూడా బస్సు డీకొట్టినట్లు స్థానికులు తెలిపారు

## నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సమావేశం



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 29** నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్ బుధవారంనాడు నందికొండ మున్సిపాలిటీ పరిధిలో మందకృష్ణ మాదిగ తలపెట్టి నటువంటి లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి మాదిలగను మమేకం చేసి సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఇన్చార్జులుగా అందుగుల రాజీవ్ మాదిగ,చుక్కా ప్రభాకర్ మాదిగ ముఖ్య సలహాదారులుగా మంద రఘువీర్ బిన్నీ, మాదిగ ,పెంచలరాజు మాదిగ ,కొమ్ము రాందాస్ మాదిగ ,బద్రి మాదిగ ,పగిడిమర్రి అంజి మాదిగ, కార్యక్రమంలో పాల్గొన్నవారు పోలేని యాదగిరి ,కొమ్ము పుల్లారావు, వీరబాబు, బద్రి ,లక్ష్మయ్య, కొంపల్లి సురేష్ రాజేష్ చాచా పి రవీందర్, సిహెచ్ ప్రవీణ్ కుమార్, పెంచల రాజు,నకుల్ రావు మాదిగ, వెంకట్ మాదిగ, రామకృష్ణ మాదిగ,

## పెద్దగట్టు జాతరకి కావలసిన నిధులను విడుదల చేయాలి

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 29:*



పెద్దగట్టు గొల్లగట్టు జాతరకి కావాల్సిన నిధులను విడుదల చేయాలని ఎంపీ కుందు రఘువీర్ రెడ్డికి మాజీ నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజ రమేష్ యాదవ్ బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలకులు జాతరను నీరు గారిచిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా శాశ్వత పనులు జరిగి భక్తులకు ఇబ్బంది జరగకుండా 20 కోట్ల రూపాయలను మంజూరు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని రెండవ అతిపెద్ద జాతరైన గొల్ల గట్టు జాతరకు భక్తులు ఇతర రాష్ట్రాల నుంచి కూడా అధిక సంఖ్యలో వస్తున్న దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా చూడాలని వినతిపత్రంలో కోరారు. దీనికి ఎంపీ రఘువీర్ సానుకూలంగా స్పందించి మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి జాతరకు సరి పోయే నిధులను సమకూర్చే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట తుడుందిల రాజశేఖర్, జంపాల అరవింద్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మాజీ ఎంపీపీ ఎడవల్లి రంగసాయిరెడ్డి కి ఘన నివాళులు

### ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

నిడమనూరు ప్రభాతవార్త జనవరి29 నిడమనూరు మండలం తుమ్మడం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నిడమనూరు మండలం మాజీ ఎంపీపీ రంగ సాయి రెడ్డి ఈనెల 22వ తారీఖున మరణించడం జరిగింది. ఆయన కార్యక్రమానికి నల్లగొండ ఎంపీ



కుందూరు రఘువీర్ రెడ్డి మరియు ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఎడవల్లి రంగ సాయి రెడ్డి గృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ రంగసాయిరెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను మరువలేమని ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ రంగ సాయి రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు మండలానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంక తి సత్యం, హాలియా మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు శంకర్ నాయక్, యువ నాయకు లు ఎడవల్లి వల్లబ్ రెడ్డి, నందికొండ మట్టారెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం: ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 29:** క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగు తుందని ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి అన్నారు. బుధవారం అనుముల మండలం శ్రీనాథపురం లోని శ్రీకృష్ణ బిపి ఈడి కళాశాల మైదానంలో సాగర్ నియోజకవర్గం పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఎన్ పి ఎల్4 ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహ కులను అభినందించారు.క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొం దించడం తో పాటు స్నేహభావం కలగజేస్తా అన్నారు. అనంతరం బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. అదేవిధంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డిని నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఖాసిం, రాష్ట్ర కార్యదర్శి గణపురం నిరంజన్, సీనియర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు సత్యనారాయణ రాజు, కొండలు యాదవ్, పలువురు పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




# ఆటో డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**కోదాడ, జనవరి 29, ప్రభాతవార్త:** ఆటో డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవల్లో భాగంగా బుధవారం కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఆటో డ్రైవర్లకు వాహన చోదకులకు రాంగ్ పార్కింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలను వివరించారు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్ పార్కింగ్, ఓవర్ స్పీడ్, ఇన్సూరెన్స్ లేకపోవడం వంటి కారణాలచే ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమిస్తే చట్టరీత్యా కఠిన చర్యలుంటాయని తెలిపారు. వ్యాపారస్తులు, వాహనదారులు పార్కింగ్ కోసం ప్రత్యామ్నాయ స్థలాలను చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఖమ్మం ఎక్స్ రోడ్, బస్టాండ్ సెంటర్, హుజూర్నగర్ ఎక్స్ రోడ్డు పలు ప్రాంతాల్లో ఇరువైపుల ఉన్న వ్యాపారులు తమ కస్టమర్ల వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో రోడ్డుపై నిలుపరాదని అన్నారు. వైన్స్, బ్యాంక్, షాపింగ్ మాల్స్ వద్ద రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నారని అన్నారు. త్రీ వీలర్ ఆటోలు కూడా రోడ్డు పైనే పార్క్ చేస్తూ



రూల్స్ అతిక్రమిస్తున్నారని, నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గత నెల రోజులుగా రాంగ్ పార్కింగ్ చేసిన 20 మంది పై జరిమానాలు విధించినట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కొంగర వెంకటేశ్వర్లు, సిబ్బంది, వాహన చోదుకులు పాల్గొన్నారు.




## పార్టీ పటిష్టతకు కృషి చేయండి

**నడిగూడెం, జనవరి 29, ప్రభాతవార్త:**



గ్రామాల్లో పార్టీ పటిష్టతకు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండు మహేందర్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని బృందావనపురం, కేశవాపురం గ్రామాలలో జరిగిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయా గ్రామాల యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. బృందావనపురం యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కాసాని శ్రీను, ఉపాధ్యక్షుడిగా పొలంపల్లి చందర్ రావు, ప్రధాన కార్యదర్శిగా మామిడి మహేష్, కేశవాపురం యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా శివరాత్రి ఉపేందర్, ఉపాధ్యక్షుడిగా షేక్ రషీద్, ప్రధాన కార్యదర్శిగా చింత త్రిమూర్తి, కార్యదర్శిగా దారా రాజు, కోశాధికారిగా సుంకోజు కరుణాచారి, కరీంనగర్ గా పనస మహేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు గోవర్ధన్, కటికల పుల్లయ్య, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పుట్టా రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేపాల పురుషోత్తం, పుట్టా చంద్రయ్య, పుట్టా శీను, పుట్టా చిరంజీవి, కంభంపాటి శ్రీనివాస్, కంభంపాటి చైతన్య, కాసాని పెద్ద బిక్షం, చింతల నాగేశ్వరరావు అర్జున్ రావు, సుబ్బారావు, ప్రసాద్, ఉపేందర్, గోపయ్య, అంజి పాల్గొన్నారు.

## విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి



**అనంతగిరి జనవరి 29 ప్రభాత వార్త:** కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రకటన ద్వారా కోరారు. కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలాల్లో ఉన్న అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు సమావేశంలో అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## రైతు భరోసా అమలులో విఫలం

**నడిగూడెం, జనవరి 29, ప్రభాతవార్త:** పైలెట్ ప్రాజెక్టు గ్రామాల రైతులకే రైతు భరోసా అందించడం తగదని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్ అన్నారు. బుధవారం నడిగూడెంలో పాత్రికేయలతో మాట్లాడుతూ 70 లక్షల మంది రైతులు ఉంటే, 5 లక్షల మందికే రైతు భరోసా నిధులు విడుదల చేసి మిగిలిన రైతులకు అన్యాయం చేశారన్నారు. పైలెట్ పైలెట్ ప్రాజెక్టు గ్రామాలకు రైతు భరోసా అందించి మిగిలిన గ్రామాలలో సన్న, చిన్న కారు రైతులు పరిస్థితి ఏమిటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారు అని అన్నారు.

## కొనసాగుతున్న ప్రత్యేక తరగతులు స్నాక్స్ ఇచ్చేందుకు నిధులు విడుదల

**నడిగూడెం, జనవరి 29, ప్రభాతవార్త:** పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. నవంబర్ మొదటి వారం నుండి ప్రత్యేక తరగతులను ఉదయం, సాయంత్రం రెండు గంటలు తరగతులను నిర్వహిస్తున్నారు. మెరుగైన ఫలితాలు సాధించే దిశగా తరగతులు కొనసాగుతున్నాయి. ప్రతిరోజు సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తూ వార్షిక పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. సిలబస్ పూర్తి కావడంతో రివిజన్ చేస్తూ తరగతులు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో సాయంత్రం ప్రత్యేక తరగతుల నిర్వహణ సందర్భంగా ప్రభుత్వము విద్యార్థులకు స్నాక్స్ ఇచ్చేందుకు గాను నిధులు కేటాయించింది. విద్యార్థులకు రానున్న 40 రోజుల పాటు స్నాక్స్ అందజేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ నా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. రూ .30.37 లక్షల రూపాయలు స్నాక్స్ నిమిత్తం నిధులు మంజూరు చేశారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లు 177, మోడల్ స్కూల్స్ 9 ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందజేయనున్నారు. ఈనెల 20 నుంచి మార్చి 10 వరకు 40 రోజుల పాటు స్నాక్స్ అందించేలా నిధులు మంజూరు చేశారు. 30, 37,440 రూపాయలు స్నాక్స్ అందించేందుకు గాను కలెక్టర్ నిధులు మంజూరు చేశారు నిధులు మంజూరు చేశారు. దీంతో విద్యార్థులకు కొంతమేరకు ఉపశమనం కలగనుంది.

## ఎం జె ఎఫ్ ప్రెస్ క్లబ్ మండల కమిటీ ఎన్నిక

**చిలుకూరు జనవరి 29 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని హై స్కూల్ ఆవరణలో మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం మాదిగ జర్నలిస్టుల ఫోరం ఎం జె ఎఫ్ మండల నూతన కమిటీని ఎమ్మార్పీఎస్ నాయకుల సమక్షంల బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా సిద్ధిల శ్రీనివాసు మన తెలంగాణ. ప్రధాన కార్యదర్శి కాంపాటి గురవయ్య వార్త ఉపాధ్యక్షులు మల్లె పంగు చిరంజీవి సూర్య కోశాధికారి నూకపంగు సైదులు నవ తెలంగాణ కార్యవర్గ సభ్యులుగా మాతంగి సైదులు నేటి మన దేశం మాతంగి వెంకటేశ్వర్లు ప్రభాత సూర్యుడు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్య కార్యదర్శి వడ్డేపల్లి క కోటేషు ఎం ఎస్ ఎఫ్ ఉపాధ్యక్షులు సిద్దిల శ్రీను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లె పొంగు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంజేఎఫ్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు ఏడో తారీఖున హైదరాబాదులో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు

## ఇందిర వృద్ధాశ్రమంలో అన్నదానం

**మునగాల జనవరి 29 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ముకుందాపురం ఇందిరా వృద్ధాశ్రమంలో వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో బుదవారం దేవరశెట్టి లింగయ్య జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని జగదాంబ కుమారులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాధలకు అనాధలకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తే పుణ్యం దక్కుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ దాతృత స్వభావంతో వృద్ధాశ్రమంలోని వారికి సహకారం అందించాలని కోరారు. మునుముందు కూడా అనాధాశ్రమానికి తమ వంతు సహకారం అందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో కుమారులు శంకర్రావు ,నాగేశ్వరరావు వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, సెక్రటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, ।శిది పబ్బా గీత దేవి, ౪ిది బెలిదే భరత్ ,౪ిలీ బోనాల సైదారావు, ౪ినిది కొండూరి మాధవి ,ద్ద్రి వంగవీటి నాగరాజు , వాసవి క్లబ్ గౌరవ సలహాదారులు దేవరశెట్టి శంకర్రావు, చుండూరు నాగ మల్లేశ్వరరావు ,గుడుగుంట్ల సాయి ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**మునగాల జనవరి 29 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన వెంగళం. రాంబాయమ్మకు బీసీ సంఘం మండల అధ్యక్షుడు చింతకాయల. నాగరాజు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుమార్తె శ్రావ్య పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె అనారోగ్యంతో భాధ పడుతున్న విషయం తెలుసుకొని రూ 5000 పండ్లు అందించినట్లు చెప్పారు. గ్రామంలో తన వంతుగా సేవా కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు చెప్పారు. ఆయన వెంట తాటికొండ.సురేష్ కాలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులుగా సలిగంటి మురళి



**కోదాడ, జనవరి 29, ప్రభాతవార్త:** టిడబ్ల్యూజే ఐజెయు ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులుగా సలిగంటీ మురళి ని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గింజల అప్పిరెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు మురళి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గింజల అప్పి రెడ్డి కి తోటి మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నియోజకవర్గ అధ్యక్షులు మురళిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దాడుల నిరోధ కమిటీ అధ్యక్షులు బాదె రాము, ఆవుల మల్లికార్జున్, తూములూరి సత్యనారాయణ రాంబాబు, దశరథ రెడ్డి, హరినాథ్, వెంకటేశ్వర్లు, పల్లపు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, దామోదర్, కరుణాకర్, రహీం, , నాగరాజు, వాసు, వెలిశాల శ్రీనివాస్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పై ఉపాధ్యాయుల ఫోకస్

**ములుగు, జనవరి 28, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ఎందుకు పాఠశాలలకు రాలేదు తెలుసుకుంటున్న క్రమంలో మంగళవారం ముదురుకున్న రష్మిత అనే అమ్మాయికి కడుపునొప్పితో బాధపడుతుండగా ఉపాధ్యాయులు ఆమెను స్థానికంగా ఉన్న పల్లె దవఖానకు తీసుకెళ్లి ఏఎన్ఎం స్వర్ణలతతో వైద్య పరీక్షలు చేయించి మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు ఆశా వర్కర్లు ఉన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వలిగొండ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

*వలిగొండ జనవరి 29 ప్రభాతవార్త:*

వలిగొండ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు కుంభం ట్రస్ట్ ఆధ్వర్యంలో పీనిక్స్ ఫౌండేషన్ శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ హైదరాబాద్ వారిచే ఫిబ్రవరి 2న మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తనయ కుంభం కీర్తి రెడ్డి మండల ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక వారి నివాసంలో ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్ని రకముల వ్యాధులకు వైద్య సంప్రదింపులు ఉంటాయని, అన్ని రకాల కంటి సమస్యలకు, కంటి ఆపరేషన్లకు మెరుగైన వైద్యం అందించి, ఉచితంగా మందులు, ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కుంభం ట్రస్ట్ ఆధ్వర్యంలో మునుముందు అనేక సేవా కార్యక్రమాలతో పాటు ఉచితంగా చిన్నపిల్లలకు, వృద్ధులకు,మహిళలకు గుండె జబ్బులకు,క్యాన్సర్ కు అనేక రకాలైన వ్యాధులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, బత్తిని లింగయ్య, బద్దం సంజీవరెడ్డి, గరిసె రవి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు నాగేశ్వర్, తుమ్మల యుగంధర్ రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, చిలుకూరి సత్తిరెడ్డి,అటిపాముల రవీంద్ర, కొండూరు భాస్కర్, కొండూరు సాయి, కాసుల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారులను నియమించాలి జిల్లా కలెక్టర్ కు వినతి

*భువనగిరి రూరల్ జనవరి 29 ప్రభాతవార్త*

:యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మునిసిపాలిటీలకు ఒక్కో మున్సిపాలిటీకి ఒక ప్రత్యేక అధికారిని నియంచాలని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో 6 మున్సిపాలిటీలకు పర్యవేక్షణ అధికారిగా ఒక్కరే ఉండడం వల్ల మునిసిపాలిటీల సమర్థవంతమైన పాలనకు ఆటంకం ఏర్పడుతుందని ప్రతి మున్సిపాలిటీకి ప్రత్యేక అవసరాలు, ప్రత్యేక సవాళ్లు ఉంటాయని అందువల్ల ఒక్కో మున్సిపాలిటీకి ఒక అధికారిని నియమించడం వల్ల పాలన నాణ్యత పెరుగుతుందని ప్రజల అవసరాలు సమర్థవంతంగా తీర్చడానికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు , ఈ కార్యక్రమంలో



వేముల అశోక్, మాజీ భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, ఉట్కూరి అశోక్ గౌడ్ ,జిల్లా నాయకులు ఏలే చంద్రశేఖర్,జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పన్నల చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరామ్, భువనగిరి మాజీ కౌన్సిలర్లు: శ్రీ మతి జనగాం కవిత , బొర్ర రాకేష్ ,ఉదయగిరి విజయ్ ,శ్రీమతి ఉదరి లక్ష్మి , శ్రీమతి నల్ల మాస సుమా మరియు జిల్లా అధికార ప్రతినిధి నీలం రమేష్ , భువనగిరి మండల అధ్యక్షులు చేరిక సురేష్ రెడ్డి, మంగు నర్సింహా రావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగుల నిరసన

*రామన్నపేట, జనవరి 29 ప్రభాతవార్త*

మండల ఉపాధి హామీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉపాధి హామీ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీవో వెంకన్న మాట్లాడుతూ గత మూడు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన నాలుగు ప్రభుత్వ పథకాలలో ఒకటైన ఆత్మీయ భరోసా అమలు చేయడంలో పండుగలను కూడా లెక్క చేయకుండా రాత్రింబగలు కష్టపడి పనిచేసిన తమను గుర్తించకుండా గత మూడు నెలలుగా కనీసం వేతనాలు ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయన ఈ



సందర్భంగా తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న జీతాలను ఇస్తూ ప్రతి నెల ఒకటో తేదీని వేతనాలు విడుదల చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఎస్ ప్రవీణ్ హరికృష్ణ సుచరిత మధు యాదగిరి ఉమారాణి నరేందర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

*ఆత్మకూరు (ఎం) జనవరి 29 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో టీజేయు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిత్యం వార్త సేకరణలో భాగంగా వర్కింగ్ జర్నలిస్ట్ లు ప్రమాదాలకు, అనారోగ్య బారిన పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని వర్కింగ్ జర్నలిస్టులకు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించాలని అనారోగ్యంతో లేదా ప్రమాదాల ద్వారా మృతి చెందితే వారి కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్గ్రేషియో



ఇవ్వాలని,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి జె యు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, ఆత్మకూరు మండల అధ్యక్షులు గద్దం నాగరాజు,టీజేయు జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు దంతూరి సుమలత తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి వార్త



# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

*భువనగిరి ,జనవరి 29 ప్రభాతవార్త*



వాసవి క్లబ్ భువనగిరి వారి ఆధ్వర్యంలో ప్రణీత్ ఫ్యాషన్స్ నందు, అమావాస్య అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమము నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ భువనగిరి అధ్యక్షులు బిజ్జాల మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బచ్చు రమేష్, కోశాధికారి జంగాల హనుమంతరావు, జోన్ చైర్మన్ ఆకుల రమేష్ ,మాజీ అధ్యక్షులు పసుపు నూరి మనోహర్ ,పాలకుర్తి వేణుమాధవ్, సభ్యులు కూరెళ్ళ శ్రీనివాస్, బిజ్జాల మల్లేష్, జైన్ రవీందర్ గుప్తా ,పొద్దుటూరి శ్యామ్ కుమార్, జిల్లా వినోద్, మచ్చ నరసింహా గౌడ్, బింగి వైకుంఠం, కాలేరు లక్ష్మణ్, బింగి సన్నీ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ రీ ఓపెన్ చేసిన బీజేపీ జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి

*ఆత్మకూరు(ఎం) జనవరి 29 ప్రభాతవార్త:*



గ్రామస్తులకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించేందుకు వాటర్ ప్లాంట్ ను రీ ఓపెన్ చేసిన అని బీజేపీ జిల్లా నాయకులు తడిసిన మల్లారెడ్డి అన్నారు. బుధవారం మండలంలో ని తుక్కాపురం గ్రామంలో గత నెల రోజుల నుండి ఆర్వీ వాటర్ ఫిల్టర్ పని చేయకపోవడంతో గ్రామంలోని ప్రజలు మంచినీళ్ల కోసం చాలా ఇబ్బంది పడుతున్నారని వారి దృష్టికి తీసుకొచ్చినారన్ని వెంటనే స్పందించి సుమారు రూ.50000 వేల రూపాయల సామాగ్రిని సమకూర్చి ప్రజలకు అందుబాటులో వాటర్ ప్లాంట్ ను రిపేరు చేయించి రీ ఓపెన్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలోతాజా మాజీ సర్పంచ్ దయ్యాల రాజు,పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, మరుపాక అంజయ్యా, మేడబోయిన నరేష్,కొల్లుజు రాజు, మల్లయ్యా,బిక్షపతి,మల్లెల వెంకన్న, గిరిబాబు,యాటసాయి,గడ్డం సాయి,మహేష్,శ్రీధర్ వీరితోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పైల సోమిరెడ్డి నియామకం పట్ల హర్షం

*మోత్కూర్ జనవరి 29 ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి ఆదేశాల మేరకు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండం సంజీవరెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడిగా పైల సోమిరెడ్డి నియమించడం పట్ల మోత్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు బుధవారం ఆర్యవైశ్య భవన్లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కార్యకర్త నుండి ఎదిగి ఎంపీటీసీగా మండల పార్టీ అధ్యక్షునిగా మోత్కూర్ ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించి మండలంలోని కాంగ్రెస్ పార్టీని సజీవంగా నిలిపిన పైళ్ల సోమిరెడ్డిని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ సమావేశంలో మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీకి అండగా ఉన్న వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ ఆదరించడం జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నిక చేయడం హర్షనీయమని అన్నారు పార్టీకి పని చేయకుండా పలుమార్లు పార్టీ మారి పార్టీలో ఉండి ఉండుకుంటూ సోమిరెడ్డిని వ్యతిరేకించిన వారిని తీవ్రంగా విమర్శించారు ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు యుగంధర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సమీర్ మాజీ సర్పంచులు కొత్తపెల్లి వెంకటేశ్వర్లు తండ సత్తయ్యా ఎర్రబెల్లి యాదయ్యా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి నరసయ్యా బీసు శ్రీకాంత్ జినుకల కనకయ్య కార్పోతుల వెంకన్న వెంకటేశ్వర్లు మెంట నాగేషు వెంట సురేషు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**తెలంగాణ వైద్య విద్యా పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్**

**దేవరకొండ, జనవరి 29, ప్రభాతవార్త:** ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ వైద్య విద్యా పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను డిసిహెచ్ఎస్ మాతృనాయక్ ని అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్యులు సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు సరైన వైద్యం అందించాలని తెలిపారు. అనంతరం అన్ని వార్డులను తిరిగి ఆసుపత్రిలో కావలసిన సదుపాయాల గురించి ఆరా తీశారు. సమాచారము ఇవ్వని సూపరిండెంట్ దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఏ అధికారి కానీ, జిల్లా కలెక్టర్ గాని, వైద్య విధాన పరిషత్ కమిషనర్, హెల్త్ సెక్రెటరీ గాని, ఎవరు వచ్చినా గాని ఆసుపత్రి సిబ్బంది మీడియాకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదు. ఎందుకంటే ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై ఎక్కడ బయట పెడతారన్న భయంతో మీడియాకు సమాచారం ఇవ్వడం లేదు, బుధవారం వైద్య విద్యా పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ వచ్చిన విషయం సూపర్డెంట్ రవి ప్రకాష్ ని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వైఎస్ కర్ణాకర్ చరవాణిలో వివరణ కోరగా మీకు చెప్పాలన్న అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు,



ఇప్పటికైనా ఆసుపత్రిలో ఏ సమావేశం కానీ, ఆసుపత్రి తనిఖీలు గాని జరిగిన మీడియాకు సమాచారం ఇవ్వాలని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వైయస్ కరుణాకర్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కోరారు, కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ మాతృనాయక్, సూపరిండెంట్ రవి ప్రకాష్, డాక్టర్ భాను ప్రసాద్, డాక్టర్ మంగుతా నాయక్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మలక్ పేట యశోదా హాస్పిటల్ లో అకలాసియా కార్డియా అనే అరుదైన జబ్బుకు మెరుగైన చికిత్స

**10వేల మందిలో ఒకరికి వచ్చే అవకాశం ఉంటుంది**

**నోటి ద్వారా ఆహారాన్ని తీసుకోలేకపోవడం ఈ వ్యాధి లక్షణం**

**వ్యాధి ముదిరిన కొద్దీ రోగి ఆహారం అందక నీరసించి ప్రాణాలు కోల్పోతాడు**

**6 నెలలుగా ద్రవ పదార్థాలను కూడా తీసుకోలేని 44 సంవత్సరాల వ్యక్తి ప్రాణాలను కాపాడిన వైద్య బృందం**

**అత్యంత క్లిష్టతరమైన వ్యాధులకు యశోదా వైద్య బృందం చక్కటి చికిత్స అందిస్తుంది**

**విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించిన యశోదా హాస్పిటల్ డాక్టర్ కిషన్ నున్సవత**

**దేవరకొండ, జనవరి 29, ప్రభాత వార్త:** అకలాసియా కార్డియా అనే అరుదైన జబ్బుకు మలక్ పేట యశోదా హాస్పిటల్ లో ఎండోస్కోపీ ద్వారా మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజిస్ట్ కిషన్ నున్సవత పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో తాటికోల్ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న టీటీడీ కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ అకలాసియా కార్డియా అనే వ్యాధి 10వేల మందిలో ఒకరికి వస్తుందని, మెల్ల మెల్లగా అత్యంత తీవ్రతరం అయి నోటి ద్వారా ఆహారాన్ని తీసుకోవడం ఇబ్బందిగా మారుతుందని అన్నారు. ఈ వ్యాధి ముదిరిన కొద్దీ రోగికి ఆహారం అందక రోజు రోజుకు నిరసించి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని చెప్పారు, గత రోజుల్లో శస్త్ర చికిత్స ద్వారా పరిష్కారం ఉండేది కానీ మలక్ పేట యశోదా హాస్పిటల్ అత్యంత అదునాతన వైద్య రీతిలో మెరుగైన చికిత్సను అందించి 44 సంవత్సరాల రంగారెడ్డి అనే వ్యక్తి ప్రాణాలను కూడా కాపాడడం జరిగిందన్నారు. 10 సంవత్సరాల క్రితం వ్యాధి సోకి ఆహార పదార్థాలు , ద్రవ పదార్థాలు తీసుకోవడానికి ఇబ్బంది పడుతూ ప్రాణాలతో కొట్టుమిట్టు లాడుతుండడంతో మలక్ పేట యశోదా హాస్పిటల్ కి తీసుకువచ్చారని, వెంటనే పరీక్షలు జరిపి ఎండోస్కోపీ చికిత్స ద్వారా వ్యాధితో పాటు ఆహారం తీసుకోవడానికి ఉన్న ఇబ్బందిని కూడా నయం చేశామని తెలిపారు. ప్రస్తుతం అతను వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని నోటి ద్వారా ఆహారం తీసుకోవడానికి అతనికి ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు. మలక్ పేట యశోదా ఆసుపత్రిలో అత్యంత ఆధునాత సౌకర్యాలు, సాంకేతిక ,వైద్య పరిజ్ఞానం, చికిత్స పద్ధతులతో కూడిన గ్యాస్ట్రో ఎంటిరాలజిస్ట్ చికిత్స అందుబాటులో ఉందని, అత్యంత క్లిష్టతరమైన వ్యాధులకు యశోద వైద్య బృందం చక్కటి చికిత్సను, పరిష్కారాలను అందిస్తుందని, ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ మీడియాకు వెల్లడించారు. ఈ సమావేశంలో హాస్పిటల్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర, మేనేజర్లు వినయ్ కుమార్, వాసు కిరణ్ రెడ్డి, వెంకట్ తదితరులు ఉన్నారు.



## క్రీడాకారులకు అన్నదాన కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 29:*

తెలంగాణ పంచాయతీ కార్యదర్శిల సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ ఆధ్వర్యంలో అనుమల మండలం శ్రీనాధపురం గ్రామంలోని వేదాంత ఇంటర్నేషనల్ స్కూల్ క్రికెట్ టోర్నమెంట్ ను బుధవారం నుండి నిర్వహిస్తున్నారు. సందర్భంగా సమ్మాన్ కార్యక్రమంలో భాగంగా క్రీడా పోటీలో పాల్గొన్న క్రీడాకారులకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఫిబ్రవరి 2వ తేదీన జరిగే బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి బుసిరెడ్డి పాండురంగ రెడ్డి హాజరుకానున్నట్లు పంచాయతీ కార్యదర్శుల సంఘ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కోశాధికారి గణపురం నిరంజన్, జిల్లా అధ్యక్షులు ఎస్కే ఖాసిం, కార్యదర్శి సతీష్, రమేష్, అనుమల కోటేష్, పంచాయతీ కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## దశరధ మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, జనవరి 29 ప్రభాతవార్త*



మండలంలోని అక్కెనపల్లి గ్రామ తాజా మాజి వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద దశరథ (35) అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ఆయన అకాల మరణం గ్రామశాఖకు తరని లోటని సంతాపాన్ని వ్యక్తం చేశారు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్. బుధవారం దశరథ మృతదేమానికి గ్రామ మాజి సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్‌తో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించి వాళ్ళ కుటుంబసభ్యులను ఓదార్చి, వారి దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందజేశారు. నివాళులు అర్పించిన వారిలో యూత్ కాంగ్రెస్ నాయకుడు రాజు యాదవ్, శివశంకర్, మంద మహేష్, బాకీ యాదగిరి, పరశురాములు, నల్లారి కృష్ణ, మర్రి సత్యనారాయణ, శివశంకర్, మరియు తదితరులు పాల్గొన్నారు




## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

*చండూరు,జనవరి29,ప్రభాతవార్త:*



చండూరు పట్టణ కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్‌నందు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చండూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, మాజి సర్పంచ్ కోడి గిరిబాబు, మాజి వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్, నల్లగంటి మల్లేష్, భూతరాజు వేణు, భూతరాజుదశరథ, గండూరి జనార్ధన్, పన్నాల లింగయ్య, కారింగు రామ్మూర్తి, బోడ వెంకటేశం, ఐతరాజు మల్లేష్, బెల్లంకొండ శేఖర్, ముజ్జు ,ఖలీల్, ఇరిగి వెంకటేశం, నాగరాజు, చొప్పరి లింగయ్య, వెంకటేశం, అనిల్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలోని కల్వర్టు ధ్వసం... ఆపై కబ్జా...



**మునుగోడు,జనవరి29,ప్రభాతవార్త:** చిన్నచిన్న కాల్వల ద్వారా జలాలు వృధా కాకుండా నీటి ప్రవాహాన్ని నిల్వ చేసి ప్రజల తాగు,సాగు నీటి కష్టాలను తీర్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన కల్వర్టును ధ్వంసం చేసి ,ఆపై కబ్జా చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఊకోండి గ్రామంలోని సర్వే నెంబర్ 214 ప్రభుత్వ భూమిలో గత ప్రభుత్వం జాతీయ మహాత్మా ఉపాధిహామీ పథకం ద్వారా లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన కల్వర్టును అదే గ్రామానికి చెంది, పక్క పట్టాదారులైన ఇద్దరు వ్యక్తులు ధ్వంసం చేయడంతోపాటు ఆయకట్టు నిర్మాణం చేసిన మట్టిని జెసిబి సహాయంతో కట్టను చీల్చి కబ్జా చేసుకున్నారు. కబ్జా చేసుకున్న వ్యక్తులనుండి ప్రభుత్వ భూమిని రక్షించాలని ,అలాగే కల్వర్టు ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు చేపట్టాలని మండల ప్రభుత్వ అధికారులను గ్రామస్తులు కోరారు. కల్వర్టును ధ్వంసం చేసిన వ్యక్తులు ప్రభుత్వ ఉద్యోగస్తులేనని విశ్వసనీయ సమాచారం.

## డిండి యువత చేయూత

*డిండి, జనవరి 29, ప్రభాతవార్త*

డిండి యువత చేయూత అనే నినాదం తో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విదంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో 28 మంది సభ్యులతో ఈ గ్రూప్ ఏర్పడిన విషయం విదితమే. అందులో భాగంగా ఎత్తపు ఈదమ్మ మరణించటం తో తమ కుటుంబానికి రూపాయలు 10వేల ఆర్థిక సాయం అందజేశారు.



# కోరికలు తీర్చిన రామలింగస్వామి... మొక్కులు తీర్చుకున్న నాయకులు





**కోమటిరెడ్డి సోదరులపై అభిమానాన్ని చాటుకున్న సుర్వి వేణు**

**అన్నదానంకు 5 లక్షల విరాళం, అర్చకులకు, సిబ్బందికి పట్టు వస్త్రాల అందజేత**

**నార్కట్‌పల్లి, జనవరి 29 ప్రభాతవార్త** తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతూ భక్తుల కొంగుబంగారంగా నిలుస్తున్న చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి కోరిన కోరికలు తీర్చే మహాదేవుడని, ఆయన ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు నిరంతరం అభివృద్ధి పథకంలో తమ అభిమాన నాయకులు కోమటిరెడ్డి సోదరుల మార్గదర్శకంలో నడుస్తుందే విధంగా ఉంటుందని అన్నారు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ మాజీ సర్పంచ్ సుర్వి వేణుగౌడ్. పేద ప్రజల అభివృద్ధి కోసం తెలంగాణ సంక్షేమం కోసం కోమటిరెడ్డి బ్రదర్స్ తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దయవల్ల తెలంగాణలో 2024 ఎన్నికల సందర్భంగా కోమటిరెడ్డి సోదరులు అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించాలని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని మొక్కుకున్నారు. ఆయన కోరుకున్న విధంగానే రామలింగేశ్వర స్వామి దయ వల్ల, తెలంగాణ ప్రజలు ముఖ్యంగా నల్లగొండ , మునుగోడు నియోజకవర్గాల ప్రజల ఆశీస్సులతో తమ అభిమాన నాయకులు అత్యధిక మెజార్టీతో గెలుపొందారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. స్వామి కటాక్షంతో తమ మొక్కులు తీరడంతో బుధవారం మౌని అమావాస్య సందర్భంగా ఆయన బీబీనగర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , వెంకట్ రెడ్డి సోదరుల విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆలయా నికి 5 లక్షల రూపాయల విరాళాన్ని అన్నదాన కార్యక్రమానికి వినియోగించడానికి ఆలయ పర్యవేక్షకులు ఇంద్రసేనారెడ్డికి అందజేశారు. అదేవిధంగా ఆనాడు ఆలయ వేద పండితులు, అర్చకులు, కార్మికులు అందరూ స్వామి వారిని ప్రార్థించినందువలన అందుకు కృతజ్ఞతగా కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ తరపున తాను ఆలయ వేద పండితులకు, అర్చకులకు పట్టు వస్త్రములు, అధికారులు, ఉద్యోగస్తులకు, కార్మికులకు మంచి దుస్తులు, మహిళా కార్మికులకు పట్టు చీరలు అందజేశారు. అనంతరం దేవాలయ అర్చకబృందం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి వేదాశీస్సులు, శేష వస్త్రములు ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెర్వుగట్టు ఎంతో మహిమాన్వితమైన క్షేత్రమని, ప్రజలకు మేలు జరిగే మొక్కులను భోళా శంకరుడు తప్పక తీరుస్తాడని అన్నారు. అదే విధంగా త్వరలో జరుగనున్న రాష్ట్ర మంత్రివర్గం విస్తరణలో భాగంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కితే తెలంగాణ తిరుపతిగా విరాజిల్లుతున్న యాదాద్రి లక్ష్మీనర్సింహ్మా స్వామి దేవాలయానికి మరో ఐదు లక్షల రూపాయలు అన్నదాన కార్యక్రమానికి ఇస్తాను అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి అందించిన విరాళాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి వచ్చే ఆదాయంతో ప్రతి సంవత్సరం శివరాత్రి పండుగ మరునాడు తమ తాత శివలింగం గౌడ్ జ్ఞాపకార్థం క్షేత్రానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. రామలింగేశ్వర స్వామి కృపతో తన కూతురికి కూడా మంచి సంబంధం కుదిరిందని, బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే స్వామి వారి కళ్యాణోత్సవానికి కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామి వారిని కొలుచుకుంటానని, భక్తులకు సేవలందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండమడుగు మాజీ జెడ్పిటిసి భాషబోయిన పెంటయ్య , మాజీ ఎంపీటీసీల పూర్వ అధ్యక్షులు బందారు ఆగమయ్య గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు బందారు శంకరయ్య, కొండమడుగు దేవస్థానం కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజ్ యువజన నాయకుడు రంగా సాయి గణేష్ ,జగదీష్ , ఆలయ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, నర్సి రెడ్డి, వంశి, రాజ్యలక్ష్మి తదితరులతోపాటు, స్థానిక నాయకులు వద్దె భూపాల్ రెడ్డి, నూర అశోక్, అలివేలు తదితరులు పాల్గొన్నారు.




## హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి - అల్లే పరమేష్

**నార్కట్‌పల్లి, జనవరి 29 ప్రభాతవార్త**

సూర్యాపేట జిల్లా కేంద్రానికి సమీపంలో ప్రేమ వివాహం చేసుకున్న దళిత కులానికి చెందిన వడ్లకొండ కృష్ణ ను గౌడ కుల సామాజిక వర్గానికి చెందిన అతని భార్య భార్గవి అన్న నవీన్ కుటుంబ సభ్యులు నమ్మించి మోసం చేసి అతి దారుణంగా హత్య చేయడం విచారకరమని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, ఈ హత్యను అన్ని ప్రజా సంఘాలు అన్ని రాజకీయ పార్టీలు ఖండించాలని మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు అల్లె పరమేష్ కోరారు. వడ్లకొండ కృష్ణను అతి దారుణంగా హత్య చేసిన నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని, ఈ ఘటనపై త్వరగా విచారించేందుకు ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసి నిందితులకు కఠిన శిక్షలు పడే విధంగా యంత్రాంగం కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కోర్టునుఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు. మరణించిన కుటుంబ సభ్యులకు ఒక కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, మూడు ఎకరాల భూమిని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## టూల్ డౌన్ కరపత్రం ఆవిష్కరణ

**చిట్యాల, జనవరి 29, ప్రభాతవార్త**




ఫిబ్రవరి 2, 3, 4 తేదీలలో మండల కేంద్రంలోని ప్రైవేట్ ఎలక్ట్రీషన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టే వర్క్ హాలిడే కార్యక్రమం జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండల ప్రైవేటు ఎలక్ట్రీషియన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిపే టూల్ డౌన్ కరపత్రాలను ఆయన వివిధ భవన నిర్మాణ కార్మిక సంఘాల ప్రతినిధులతో కలిసి విడుదల చేశారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఎలక్ట్రీషన్ వర్కర్స్ రేట్లు పెంచాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తాడూరు చంద్రం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రైవేటు ఎలక్ట్రీషియన్ వర్కర్స్ యూనియన్ నల్లగొండ, సూర్యాపేట జిల్లాల అధ్యక్షులు పరికుప్పల హన్మంతు, తోట శ్రవణ్ కుమార్, చిట్యాల మండల అధ్యక్షులు బరాల స్వామి, బెల్లి యాదయ్య, కమ్మంపాటి నర్సింహ, పాల నర్సింహ, మంచాల గణేష్, లింగస్వామి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమావాస్య పూజలు

**చిట్యాల రూరల్, జనవరి 29, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ శివారులోని శ్రీరామలింగేశ్వర స్వామి గుట్టపైన ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. బుధవారం చొల్లంగి అమావాస్య సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిట లాడింది. దేవాలయం కమిటీ చైర్మన్ బండ లింగస్వామి అలివేలు దంపతు లతో పాటు డైరెక్టర్లు రెడపాక స్వామి, దోర్నాల సంజీవ, భక్తులు స్వామి వారికి అభిషేకం, గోత్రనామార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుని, కట్న కానుకలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా చైర్మన్ లింగస్వామి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా సమస్యలను ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లి గుట్టవద్ద పూర్తి స్థాయిలో వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం గ్రామానికి చెందిన చెరుకు స్వామి గౌడ్ పూజల్లో పాల్గొన్న భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొడిగె లక్ష్మయ్య, బొడిగె ప్రభాకర్, పాపని వాసుదేవ్, అన్నెబోయిన రమేష్, వడ్డేపల్లి రమేష్, గోపగోని శేఖర్, మిద్దెల విజయ్, నమ్ముల నరేందర్, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## చదువుతోపాటు మానసిక . శరీరక వికాసానికి క్రీడలు ఎంతో అవసరం

**రేపాల మదన్ మోహన్**




**శాలిగౌరారం ప్రభాత వార్త జనవరి 29.** విద్యార్థులు క్రమశిక్షణ అలవరుచుకోవాలని ఉమ్మడి నల్గొండ ఖమ్మం జిల్లాల లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్, యూత్ ఎంపవర్మెంట్, ట్రైనర్, లయన్ పి ఎంజెఎఫ్ రేపాల మదన్ మోహన్ అన్నారు. నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల ప్రభుత్వ మోడల్ స్కూల్ లో శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ ను రేపాల మదన్ మోహన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువు తో పాటు మానసిక, శారీరక వికాసాని కి క్రీడలు ఎంతో అవసరమన్నారు. చాలా పాఠశాల లో క్రీడా వస్తువులు లేక విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారన్న ఉద్దేశ్యం తో తాను సొంత ఖర్చుల తో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 221 ప్రభుత్వ పాఠశాలకు స్పోర్ట్స్ కిట్స్ ను అందజేశానన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మొబైల్ ఫోన్ లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, ఫాస్ట్ జోన్ చైర్మెన్ ఎర్ర శంబులింగారెడ్డి, మెంబర్స్ దునక వెంకన్న, గుండ్ల రామ్మూర్తి, నల్గొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల పిచ్చయ్య, మోడల్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఉపాధ్యాయులు చిత్తలూరి సత్యనారాయణ, కుక్కడపు శ్రీనివాస్, స్కూల్ పీడీ బొడ్డు మల్లేష్ ఉపాధ్యాయులు కేతేపల్లి శ్రీనివాస్, దామెర్ల కృష్ణయ్య, సంపత్ కుమార్, శ్రీరాములు, అనురాధ, సంగీత, సంధ్య, సృజన, శ్వేత, స్వప్న, తండు ఆంజనేయులు, యూనస్, రవి, వేణు, జిబున్నీస, సరస్వతి, సువర్ణ, పావని, రాజు, వెంకటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండ శంకరయ్య గౌడ్ కు ఘన నివాళులు

**కట్టంగూర్, జనవరి 29, ప్రభాతవార్త**

మండలంలోని పిట్టంపల్లికి చెందిన మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి గౌడ్ తండ్రి కొండ శంకరయ్య గౌడ్ మృతి చెందిన విషయం విధితమే. బుధవారం జరిగిన దశ దినకర్మలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ పాల్గొని శంకరయ్య గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో వివిధ పార్టీల నాయకులు గడుసు శంకర్ రెడ్డి, చిట్యాల రాజిరెడ్డి, తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం నాయకుడు మాద సైదులు గౌడ్, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం నాయకులు జాలఅంజయ్య యాదవ్ ఉన్నారు.



# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

.. కలెక్టర్ ఇలా త్రిపాఠి

హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

సిబ్బంది వివరాలు పౌర సేవల వివరాలు సేకరణ





**హాలియా ప్రభాతవార్త జనవరి 29** ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల వైద్య సేవల నిమిత్తం గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. బుధవారం హాలియాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిరుపేదలకు అందుతున్న వైద్య సేవలపై తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రోజువారి ఓపి, సేవలు ల్యాబ్, ఫార్మసీ ఉద్యోగుల పని తీరు తదితర అంశాలపై పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటలు పని చేస్తుందని ఇట్టి కేంద్రంలో కొంత సిబ్బంది కొరత ఉందని తాత్కాలికంగా వాటి సమస్యను అధిగమించేందుకు ఆరోగ్య కేంద్రంలో ఉన్న సూపర్వైజర్ డిప్యూటేషన్ రద్దుపరిచి ఇక్కడే డ్యూటీ చేసే విధంగా తక్షణమే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొందాలని ఆరోగ్య కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించబడుతున్నాయని పేర్కొన్నారు. చిన్నచిన్న సమస్యలకు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించడం ద్వారా ఆర్థిక భారం పెరుగుతుందని సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రజలకు ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ల్యాబ్, ఓపి, ఫార్మసీ తదితర సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సీరం కలెక్షన్ సెంటర్ ను తక్షణమే మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటల ఆరోగ్య కేంద్రం అయినప్పటికీ ఇద్దరు డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఒకరు మాత్రమే ఉండడం గతంలో ప్రభుత్వ జీవోలో పేర్కొనడం ద్వారా ఒకరు మాత్రమే అందుబాటులో ఉంటున్నారని గుర్తు చేశారు. ఇట్టి విషయాలపై రాష్ట్ర ఉన్నతాధికారులతో మాట్లాడి మరో వైద్యున్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తహసీల్దార్ రఘు వైద్యాధికారి రామకృష్ణ ఆర్ఐ నవీన్ తదితరులు ఉన్నారు.

# నిధుల వినియోగంలో గత పాలకులు విఫలం

ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

మున్సిపాలిటీ పాలకవర్గం వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే హాజరు..

హాలియా పట్టణ అభివృద్ధిపై ధీమా..




**హాలియా ప్రభాతవార్త జనవరి 29** గడచిన ఐదేళ్లలో హాలియా మున్సిపాలిటీకి మంజూరైన అభివృద్ధి నిధులను సద్వినియోగం చేసుకోవడంలో గత పాలకులు విఫలమయ్యారని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సున్నితంగా విమర్శించారు. దినదినాభివృద్ధి చెందుతున్న హాలియా పట్టణాన్ని పార్టీలకతీతంగా ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. బుధవారం హాలియా పురపాలక సంఘం పాలకవర్గం వీడ్కోలు సమావేశానికి హాజరై మాట్లాడారు. గతంలో హాలియాను అభివృద్ధి పరచడంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పాత్ర మరువలేనిది అన్నారు. ఆయన అభివృద్ధిని ఆదర్శంగా తీసుకొని వచ్చే ఐదేళ్లలో హాలియా పట్టణాన్ని పార్టీలకు అతీతంగా సుందరీకరిస్తామని పేర్కొన్నారు. గత పాలకులు ఇల్లు చక్కదిద్దలేక బయట గొప్పలు అన్న చందంగా నిధులను సద్వినియోగం చేసుకోవడంలో సరైన కార్యాచరణ చేయలేదని విమర్శించారు. రాబోయే ఐదేళ్లలో హాలియా పట్టణాన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక ప్రణాళికలు చేపడతామని ఇందులో భాగంగా పార్టీ ఏదైనా వార్డు అభివృద్ధికి సమపాళ్లలో నిధులు కేటాయిస్తామని వివరించారు. శాస్త్రీయతకు విరుద్ధంగా కేవలం రాజకీయ ఉపాధి కోసమే గత పాలకులు హాలియా మున్సిపాలిటీ ఏర్పాటు చేసినట్లు అర్థమవుతుందన్నారు. గతంలో గ్రామ పంచాయతీలో ఉన్న సుమారు 3600 మంది ఉపాధి కూలీలు మున్సిపాలిటీ ఏర్పాటు అనంతరం ఉపాధి కోల్పోయారని ఇదే పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉందని గుర్తు చేశారు. ఇట్టి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందకపోవడంపై గతంలో జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో చర్చించామని రాష్ట్రస్థాయిలో తీసుకుని నిర్ణయం పై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ వచ్చే ఐదేళ్లలో హాలియా పట్టణాన్ని అభివృద్ధిపరిచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తాజా మాజీ చైర్ పర్సన్ ,కౌన్సిలర్లను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్ మార్కెట్ వైస్ చైర్మన్ కాల్ సాని చంద్రశేఖర్ తాజా మాజీ వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి తాజా మాజీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి తాజా మాజీ కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య అన్నిపాక శ్రీనివాస్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య గౌని సుధారాణి రాజా రమేష్ ,చింతల దీప్తి, తక్కెలపల్లి ఎల్లమ్మ ప్రసాద్ నాయక్ కోఆప్షన్లు చాపల సైదులు, డోమినిక్, అన్వర్ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# అన్యమతస్థులకు అనుమతివ్వకండి లేని పక్షంలో ఉద్యమిస్తాం

– హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి

**నార్కట్‌పల్లి, జనవరి 29 ప్రభాతవార్త** చెరువుగట్టు దేవస్థానంలో గుట్ట కింద వేలంపాట వేసిన షాపులను అన్యమతస్తులు లీజుకు తీసుకోవడం గానీ, వర్కర్లుగా పనిచేయడం గాని చేయకూడదని,అట్లా ఎవరైనా షాపులను నిర్వహిస్తున్నా, షాపులలో పనిచేస్తున్నా తక్షణమే అటువంటి షాపులను సీజ్ చేయాలని హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి సంగపాక రాంబాబు డిమాండ్ చేశారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఆలయ ఈవో వెంటనే స్పందించి దీనిపైన చట్టం ప్రకారం చర్య తీసుకోవాలని కోరారు.ఈ మేరకు బుధవారం దేవస్థాన ఈవో నవీన్‌కు,అధికారులకు వినతి పత్రం అందించి తమ డిమాండ్లను తెలిపారు.గతంలో దేవస్థానం పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రత గురించి కూడా లేఖ అందించినా నిర్లక్ష్యం కారణంగా ఎటువంటి మార్పు లేదని, దీనిపైన దృష్టి పెట్టి దేవస్థానాన్ని పరిశుభ్రంగా ఉంచమని ఈవో ను, అధికారులను కోరారు.శాశ్వత పరిష్కారం చూపని పక్షంలో కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఇంచార్జ్ బొడ్డుపల్లి వెంకటేష్ ,ఉమేష్,క్రాంతి కుమార్, సిహెచ్. శివ, సిహెచ్. మహేష్, రాచకొండ కార్తీక్,బొడ్డుపల్లి మహేష్, మేడి కార్తీక్,రూపాని అంజి తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులలో సిజేరియన్ ల సంఖ్య తగ్గించాలి

వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 29** ప్రభుత్వ ఆసుపత్రులకు కాన్పుల కోసం వచ్చేవారిలో సిజేరియన్ డెలివరీల సంఖ్యను తగ్గించేందుకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ఆదేశించారు. నాగార్జునసాగర్ లోని కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో బుధవారం నాడు ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని జిల్లా ఏరియా ఆసుపత్రుల మరియు ఏరియా ఆసుపత్రుల డి సి హెచ్ ల తో, సూపరిండెంట్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంతకు ముందు నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రికి చేరుకున్న డాక్టర్ అజయ్ కుమార్ సాగర్ ఆస్పత్రిలో రోగులకు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను మెరుగుపరచాలని దానికి అనుగుణంగా తమ విధివిధానాలను అలవర్చుకోవాలని సూచించారు. ఇప్పుడిప్పుడే ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల సంఖ్య పెరుగుతూ ఉందని , ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ కాన్పులను సంఖ్యను పెంచేలా ప్రయత్నం చేయాలని అన్నారు. ఏరియా ఆసుపత్రిలో పరిధిలో మౌలిక సదుపాయాల కొరత ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో నాగార్జునసాగర్ కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ భాను ప్రసాద్ నాయక్, నల్గొండ డాక్టర్ డిసిహెచ్ డాక్టర్ మాతృనాయక్, సూర్యాపేట ఏరియా ఆసుపత్రి డి సి హెచ్ డాక్టర్ వెంకటేశ్వర్లు, యాదాద్రి జిల్లా ఏరియా ఆసుపత్రి డి సి హెచ్ డాక్టర్ చిన్నానాయక్ లతోపాటు దేవరకొండ మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి

## గ్రామశాఖ నూతన కమిటి ఎన్నిక

నార్కట్‌పల్లి, జనవరి 29 ప్రభాతవార్త



పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాట ఫలితంగా ఎబిసిడి వర్గీకరణ కోసం ఫిబ్రవరి 7 వ తేదీన లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమంలో పాల్గొనడం కోసం ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. మేడి నర్సింహా నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జీ చింతా సైదులు, సీనియర్ నాయకులు బొడ ఎల్లయ్య,లింగాల యాదయ్య. మేడి శంకర్ ల ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిగూడెం గ్రామశాఖ నూతన కార్యవర్గాన్ని మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు. నూతన గ్రామశాఖ అధ్యక్షునిగా ఇంద్రకంటి ఈశ్వర్, ఉపాధ్యక్షునిగా దండు లింగయ్య, మేడి గణేష్,ప్రదాన కార్యదర్శి వడ్డెపల్లి రవి, కార్యదర్శి పందిరి మహేష్ , సంయుక్త కార్యదర్శి దండు జైరామ్, ప్రచార కార్యదర్శి దండు కృష్ణా, కోశాధికారి సిరిపంగి దిలీప్ కుమార్, కార్యవర్గ సభ్యులు దండు శంకర్ (రెడ్డి), ఇంద్రకంటి సుదర్శన్,మేడి ఉపేంద్ర (డాన్),తీగల బాలస్వామి,దండు ప్రసాద్,మేడినవీన్, మేడి ఎల్లేష్,మేడి రామలింగయ్య,ఇంద్రకంటి నర్సింహాలను నూతన కమిటీ గా ఎన్నుకున్నారు.

# క్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

బీబీనగర్ జనవరి 29, ప్రభాతవార్త:



మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తహసీల్దార్ శ్రీధర్ తెలిపారు. మండలంలోని మహదేవపురం గ్రామంలో గల అక్కన్న మాదన్నలచే నిర్మించిన శ్రీ వేణుగోపాల స్వామి ఉమామహేశ్వర ఆలయాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాదాయ శాఖ సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 26 నుండి 28 వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు వివిధ శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై.



శ్రీనివాస్ రెడ్డి, ఈవో రుద్ర వెంకటేశం, ప్రత్యేక అధికారి రాకేష్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ కవాడపు శివారెడ్డి, ధర్మకర్తలు దండెం ప్రభాకర్, కందడి రవణమ్మ, దండెం రవీందర్, టీ జస్వంత్ సింగ్, గాండ్ల నగేష్, మునిగళ్ళ కొండల్, కోఆప్షన్ సభ్యులు శ్రీమన్నారాయణ, మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి మాధవి, దేవాలయ మాజీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గాండ్ల రమేష్, వెంగళ ప్రతాపరెడ్డి, ఎలిమినేటి స్వామి, భూపాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు, కృష్ణ, భాస్కర్ రెడ్డి, పద్మా రెడ్డి, నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, అఖిల్, జంగయ్య, గంగయ్య, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై స్పందించాలి

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)




జిల్లా పోలీసు కార్యాలయం లో బుధవారం జిల్లా పోలీసు అధికారులతో ఎస్పి సన్ ప్రీత్ సింగ్ పోలీసు అధికారుల తో నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కేసులు, పిర్యాదులు పెండింగ్ లేకుండా పని చేయాలని, నాణ్యమైన దర్యాప్తు చేయాలి, పిర్యాదులపై త్వరగా స్పందించాలి అని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. వాహనాల నాణ్యతను పరిశీలించి కందిషంలో ఉంచాలి అని తెలిపినారు. ఈ కార్యక్రమం లో ఏ ఆర్ అదనపు జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట సబ్ డివిజన్ డి.ఎస్.పి రవి , కోదాడ డివిజన్ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, ఏ ఆర్ డిఎస్పి నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ హరిబాబు, జిల్లాలో ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ లు ఎస్ఐలు డి సి ఆర్ బి ఐటీ కోర్ సిబ్బంది ఉన్నారు.

# పంతం నెగ్గించుకున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## పైళ్ల సోమిరెడ్డికి సముచిత స్థానం



మోత్కూర్, జనవరి 29 ప్రభాతవార్త.

కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకొని దశాబ్దాల తరబడి నుంచి పనిచేస్తున్న కరడుగట్టిన కాంగ్రెస్ వాదులకు సముచిత స్థానం కల్పించడంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పెద్దపీట వేస్తున్నారు. ఇందుకు నిలువెత్తు నిదర్శనం మోత్కూరు మండలంలో గత 30 సంవత్సరాలుగా పార్టీని నమ్ముకుని ఎన్ని ఒడిదొడుకులు ఎదురైన పార్టీని వదలని కార్యకర్తలను అక్కున చేర్చుకుంటూ పార్టీలో సముచిత స్థానం కల్పించేందుకు శ్రీకారం చుడుతుండడంతో పార్టీ శ్రేణుల్లో సంబరాలు అంబరానంటుతున్నాయి .30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ నమ్ముకొని మాజీ మంత్రి పురుషోత్తం రెడ్డి అనుచరునిగా ఆయన మరణ అనంతరం కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరునిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని బతికించుకుంటూ కార్యకర్తలకు అండగా నిలిచిన మాజీ ఎంపీటీసీ ,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ భర్త పైళ్ల సోమిరెడ్డిని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా నియమించుకోవడంలో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిసఫలీకృతమయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఎంపీగా గతంలో గెలిచి జిల్లా కాంగ్రెస్ పార్టీని బతికించుకున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనను నమ్ముకున్న పైళ్ల సోమిరెడ్డి కి పార్టీలో తగిన ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేశారు .పార్టీ సభ్యత్వం లేకుండా కోమటిరెడ్డి బ్రదర్ ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ చేరిన 10 రోజులకే తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు టికెట్ ఇప్పించుకొని గెలిపించుకున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి బ్రదర్స కు, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మాటలు వినకుండా పైళ్ల సోమిరెడ్డి నియామకాన్ని వ్యతిరేకించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండెంసంజీవరెడ్డి ,రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా పైళ్ల సోమిరెడ్డిని నియమించి తుంగతుర్తి ఎమ్మెల్యేకి షాకిచ్చారు. దీనితో మోత్కూర్ ,అడ్డగూడూరు, మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు సోమిరెడ్డి నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పార్టీలో పనిచేసిన వారికి ప్రాధాన్య ఇవ్వకుండా, వారిని వ్యతిరేకించడం పాటు పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారికి కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత ఇవ్వడం పట్ల మోత్కూరు, గుండాల ,అడ్డగూడూరు ,ఆత్మకూరు మండలం కార్యకర్తలు తీవ్రంగా విమర్శిస్తున్నారు .అయినా రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా పైళ్ల సోమిరెడ్డి నియమించుకొని యాదాద్రి భువనగిరి జిల్లాపై తన పట్టు నిరూపించుకొని తన పంతం నెగ్గించుకున్నారని కార్యకర్తల హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిజమైన కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానం జిల్లా మంత్రి కల్పిస్తుండడంతో మోత్కూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకునే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి

# ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత పాటించాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జనవరి 29 ప్రభాతవార్త




వలసల నివారణకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అర్హులైన కూలీలందరికి100రోజుల పని కల్పించేలా పారదర్శకంగా చేపట్టాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. బుధవారం స్థానికమండల పరిషత్ కార్యాలయ అవరణలో 2023-24 అర్థిక సంవత్సరానికి సంబంధించి మండలంలోని 46 గ్రామపంచాయతీలలోఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన 14వ విడత సామాజిక తనిఖీల్లో భాగంగా నిర్వహించిన ప్రజావేదిక(ఓపెన్ఫోరం)లో అయన మాట్లాడుతూగ్రామీణ స్థాయిలో శాశ్వత ప్రాతిపదికన వనరుల పేరిట పెంపే లక్ష్యంగా ఉపాధి హామీ పనులు చేపట్టాలన్నారు. జాబ్ కార్డు కలిగి పని అడిగిన అర్హులైన ప్రతి కూలీకి ఉపాధి హామీ పనులు కల్పించి ఇందిరమ్మ అత్మీయ భరోసా వర్తించేలా చూడాలన్నారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధిసంస్థ పథకం సంచాలకులు నవీన్కుమార్ మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలో అయకట్టు ప్రాంతం అయినప్పటికీ 1-4-2023 నుండి 31-3-24 వరకు మండలంలో సుమారు రూ.4.31లక్షల వ్యయంతో సుమారు మూడు లక్షల పని దినాలు కల్పించడం అభినందనీయమన్నారు.సామాజిక తనిఖీ బృందం పరిశీలనలో మాస్టర్ల కొట్టివేత, దిద్దుళ్లు గుర్తించారని, ఇలాంటివి పునరావృత్తం కాకుండా క్షేత్రస్థాయిలో ఉపాధిహామీ అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పని ప్రదేశాలను సందర్శించి కూలీల హాజరును పరిశీలించాలన్నారు. ఇలాంటి చిన్న చిన్నపొరపాటు జరగకుండా అధికారుల పర్యవేక్షణ అవరమన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి వేణుగోపాల్రావు, క్లస్టర్ ఏపిడి బాలకృష్ణ,ఎవిఓ గౌతమి, ఎంపిడిఓ శేషగిరిశర్మ, సాంకేతిక సహాయకులు సాంబశివచారి, ఏపివో కళావతి, స్టేట్ రిసోర్స్ పర్సన్, జిల్లా రిసోర్స్ పర్సన్స్, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధి హామీ సిబ్బందికి గత మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో తమకు న్యాయం చేయాలంటూఎపిఓ కళావతి అధ్వర్యంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) ఉపాధి హామీ క్షేత్రసహాయకులు, కంప్యూటర్ అపరేటర్లువినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎలు రాజేశ్వరి, రేణుక, పురుషోత్తం, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత వారోసాలపై అవగాహన సదస్సు




. తిరుమలగిరి జనవరి 29 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో ప్రాంతీయ రవాణాధికారి సూర్యాపేట ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ ఈ కార్యక్రమానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు మరియు వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని ఆయన తెలిపారు కార్లు లారీలు స్కూలు బస్సులు నడిపే డ్రైవర్లు కచ్చితంగా సీటు బెల్టు పెట్టుకుని వాహనాలు నడపాలని ఆయన చెప్పారు మరియు ముఖ్యంగా మరియు లిక్కర్ తాగి వాహనాలు నడపరాదని ఆయన సూచించారు ఆర్టీవో రూల్స్ ప్రకారం వాహనాలు నడిపి ప్రాణాలు కాపాడుకోవాలని ఆయన సూచించారు చిన్న పిల్లలకు వారి తల్లిదండ్రులు బైకులు కారు ఇవ్వవద్దని ఆయన చెప్పారు స్కూల్ పిల్లలు ఇప్పటినుండే ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకొని రానున్న రోజుల్లో వాటికి అనుకూలంగా వాహనాలు నడపాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్టీవో జి సురేష్ రెడ్డి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ జయప్రకాశ్ రెడ్డి. ఎ ఆదిత్య మండల విద్యాధికారి ఐ శాంతయ్య జడ్పిహెచ్ఎస్ తిరుమలగిరి హెడ్మాస్టర్ దామర శ్రీనివాస్ మరియు నలుగురు అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన ఘనంగా సుదర్శన హోమం

మేళ్లచెరువు జనవరి 29 ప్రభాతవార్త

స్థానిక శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సుదర్శన హోమములు, శ్రీవిష్ణు సహస్రనామపారాయణములు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, హారతులు, పూర్ణాహుతి, పల్లకీ సేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు, దైవనామ స్మరణ భజనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా అమావాస్య ప్రత్యేక పూజలు

## జనసంద్రంగా మారిన చెర్వుగట్టు

## పంచాక్షరి నామంతో మార్మోగిన మూడుకొండలు

*నార్కట్‌పల్లి, జనవరి 29 ప్రభాతవార్త*

తెలంగాణ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి నెల అమావాస్య సందర్భంగా జరిగే జాతర అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం అత్యతం పవిత్రంగా భావించే మౌని అమావాస్య సందర్భంగా స్వామి వారి క్షేత్రంలో స్వామిని దర్శించుకోడానికి లక్షలుగా భక్తులు తరలి వచ్చారు. ఒక వైపు బ్రహ్మోత్సవాల నిర్వహణ ఏర్పాట్లతో గట్టుప్రాంతమంతా పండుగ శోభను సంతరించుకోగా అమావాస్య సందర్భంగా స్వామి వారిని



దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకుని అక్కడే నిద్రచేస్తుండడంతో చెర్వుగట్టు క్షేత్రమంగా జనసంద్రంగా మారింది. హైద్రాబాదు తదితర ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తుల హరనామస్మరణలతో మూడు



కొండలు ముక్కంటీశుని భక్తిలో తడిచి పోయాయి. వణికిస్తున్న చలిని కూడా లెక్క చేయకుండా భక్తులు ఘాట్‌రోడ్డుపై సైతం నిద్రించడానికి ఉపక్రమించారు. అమావాస్య సందర్భంగా స్వామి వారి మహామండపంలో ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి లక్షపుష్పార్చన కార్యక్రమాన్ని భక్తుల శివనామస్మరణ మధ్య నిర్వహించారు. అమావాస్య రోజు స్వామి అమ్మవార్లను సేవించి ఈ క్షేత్రంలో నిద్రించిన ఎడల భక్తులకు మానసిక శారీరిక రుగ్మలనుండి విముక్తి కలుగుతుందని భక్తుల ప్రధాన నమ్మిక. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్, అర్చకులు సతీష్ శర్మ, నాగయ్య శర్మ, సురేష్ శర్మ, శ్రీకాంత్ శర్మ , జగదీష్ శర్మ తదితర అర్చక బృందం, అలయ అధికారులు ఇంద్రసేనారెడ్డి, శ్రీనివా స్‌రెడ్డి, ఎర్సి రెడ్డి, వంశీ, మహేందర్, నరేష్ తదితర సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం

*మిర్యాలగూడ జనవరి 29 ప్రభాతవార్త*

మిర్యాలగూడ తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న యువకుడు మంగళవారం సాయంత్రం అదృష్టమయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం త్రిపురారం మండలం బెజ్జికల్ గ్రామానికి చెందిన ప్రవీణ్ (30) మిర్యాలగూడ తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా ఇటీవల కాలంలో జాయిన్ అయ్యాడు. కాగా మంగళవారం సాయంత్రం రెడ్డికాలనీ ఇంటి నుంచి బయల్దేరి బయటకు వెళ్ళాడు. అప్పటినుంచి కనిపించకపోవడంతో బంధువులు మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. కాగా బుధవారం వేములపల్లి మండల కేంద్రంలోని నాగార్జునసాగర్ ఎడమకాలువ వద్ద ప్రవీణ్ కు చెందిన స్కూటీ పార్క్ చేసి ఉండడంతో ఎడమ కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని స్థానికులు భావిస్తున్నారు. కాగా రెడ్డి కాలనీ నుంచి ఎక్కడికి వెళ్లాడు.. ఎడమ కాల వద్ద స్కూటీ లభించడానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పపంచంలో జ్ఞానాని కంటే గొప్పది లేదు

*దుగ్గొండి, జనవరి 29, ప్రభాతవార్త*

సమాజంలో జ్ఞానాని కంటే గొప్పది లేదని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రిటైర్డ్ ఐపిఎస్ అన్నారు. మండలంలోని లక్ష్మిపురం గ్రామంలో బుధవారం సేరో పలకరింపు పలకరింపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంద శ్యామ్ తల్లి మంద సుశీల మృతి చెందారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేరోస్ ప్రతి నిరుపేదకు అండగా ఉంటుందన్నారు. ఆపదలో ఉన్నవారికి స్వేరోస్ మనోధైర్యం కల్పించి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, చింతం సదానందం, మాజీ ఎంపీపీ కట్ల కోమలభద్రయ్య, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, బిఆర్ఎస్ నర్సంపేట యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, స్వేరోస్ పుల్ల కిషన్, సుభద్ర శ్యామ్, సుకినే రాజేశ్వర్ రావు, మేరుగు రాంబాబు, మోర్తాల రాజు తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలను నిర్మూలించాలి

*దుగ్గొండి, జనవరి 29, ప్రభాతవార్త*



బాల్య వివాహాలను నిర్మూలించాలని జండర్ స్పెషలిస్టు రమాదేవి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో బుధవారం బేటి బచావో, బేటి పడావో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆడపిల్లల హక్కుల గురించి వివరించారు. వయసు నిండని పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఆడపిల్లలు ఆపదలో ఉన్నప్పుడు 1098కి, 100కు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలగొండ రామస్వామి, ఉపాధ్యాయులు ఎస్‌కే. అహ్మద్, మహేష్, రజిని, అరుణ, లీలావతి, సుశీల, సంధ్యారాణి, కిరణ్, జుమ్మిలాల్, శ్రీనివాస్, సునిత పాల్గొన్నారు.

## అయోడిన్ లోపంతో పలు అనారోగ్య సమస్యలు

*చెన్నారావుపేట, జనవరి 29, ప్రభాతవార్త*

నిత్యం తీసుకునే ఆహారంలో అయోడిన్ లోపించడం వల్ల పలు అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని కేఎంసి అసిస్టెంట్ ప్రొఫేసర్ డా. అనూష అన్నారు. మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్‌లోని విద్యార్థులకి ఐటిసి ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియ సహకారంతో ఇనిస్ట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అయోడిన్ లోపం, రూగ్మతులు పౌష్టికాహారము యొక్క ఆవశ్యకత పట్ల బుదవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ మన పెరిటి తోటలో సీజనల్‌గా దొరికే పండ్లు, కూరగాయాలు, ఆకుకూరలు క్రమం తప్పకుండా తినాలని తెలిపారు. అయోడిస్ లోపం వల్ల థైరాయిడ్, గాయిటర్ లాంటి వ్యాదులు వస్తాయని కావున గర్భిణీస్త్రీ ఆరోగ్య వంతమైన బిడ్డకు జన్మనివ్వాలంటే పౌష్టికాహారం తప్పక తీసుకోవాలని తెలిపారు. బాలింత, గర్భిణీలు, కౌమార బాలబాలికలు అయోడిన్ లోపాన్ని నివారించుకొని ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఇన్స్టిట్యూట్ ఫ్లర్ గ్లోబర్ డెవలప్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ నల్లబెల్లి రాజు, చెన్నారావుపేట విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.




## రైస్ మిల్ డ్రైవర్ల వేతనాల నూతన అగ్రిమెంట్ అమలు చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 29 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలో పార్‌బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్ స్‌తో యాజమాన్యాలు చేసుకున్న నూతన వేతన కూలీ ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని ఐఎన్‌టియుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య అన్నారు. బుధవారం మిర్యాలగూడ రహదారిలోఉన్న వ్యవసాయ గోదాంలో జరిగిన హమాలీ, డ్రైవర్స్ యూ నియన్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వెంటనే కొత్త వేతనాలు అందించాలని, 8గం.ల పని విధానాన్ని అమలు చేయా లని కోరారు. ఈ సమావేశంలో డ్రైవర్ స్ యూనియన్ అధ్యక్షులు చలిగంటి జానయ్య, సెక్రటరీ మేకపోతుల వీరబాబు, నాయకులు కాకిలేటి సుబ్బారావు, గడ్డం నాగ రాజు, శీలం రాజు, మీసాల నరేష్, చల్లా శ్రీను, అమరబోయిన ప్రసాద్, సోమగాని బాలకృష్ణ, మోదాల సీతారాములు, పగిడి లింగయ్య, షేక్ జానీపాషా, చల్లా లక్ష్మినారాయణ, బొడ్డు వీరయ్య, ఆకుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి, వాసవి వనితా లెజెండ్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**- అమావాస్య సందర్భంగా 500 మంది నిరుపేదలకు అన్నదానం**

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 29 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని వాసవి, వాసవి వనితా లెజెండ్ క్లబ్ ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా బుధవారం పితృదేవతల పేరున స్థానిక మెయిన్ రోడ్డులో ఉన్న రాఘవేంద్ర సూపర్‌మార్కెట్ వద్ద 500 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పితృదేవతల పేరు న అమావాస్యరోజున నిరుపేదలకు అన్నదానం పేరుతో ఆకలి తీర్చడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వాసవి, వాసవి వనితా లెజెండ్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు పట్టణంలో చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు, కార్యదర్శి వీరవెల్లి వెంక టేశ్వర్లు(కొండలు), కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు, వాసవి వనితా లెజెండ్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పొలిశెట్టి ఝాన్సీ రాణి, తిపిరిశెట్టి ప్రవల్లిక, కోశాధికారి కొండా లీ లా, సభ్యులు ఓరుగంటి నాగేశ్వరరావు, పొలిశెట్టి నరసింహారావు, ఉప్పల గోపాలకృష్ణ, బచ్చు రామారావు, మురళి, కొండల్‌రావు, ప్రవీణ్, ఉప్పల రాంనరేష్, గోపి, లోకేష్, ఆకులరాము తదితరులు పాల్గొన్నారు.

## వెలిదండలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

*గరిడేపల్లి జనవరి 29 ప్రభాతవార్త :*

మండలంలోని వెలిదండ గ్రామంలో బుధవారం సిసి రోడ్డు పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతి అంజన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ సంబంధించిన ఐదు లక్షల నిధులతో వెలిదండ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మారుమూల గ్రామాలలో సైతం కనీస సౌకర్యాలను కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందిస్తూ గ్రామాలలో ప్రజలకి అవసరమైన పనులను పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాలలో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు కార్యక్రమంలో రేగులగడ్డ తండా మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుల జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరరావు,



మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, చనగాని సాంబయ్య, వీసాల వెంకటేశ్వర్లు, ఎలుగురి నరసింహారావు, జంగం కోటేశ్వరరావు, సిపిఎం నాయకులు యానాల సోమయ్య, సిపిఐ నాయకులు మామిడి శ్రీను, ఐ ఎన్ టి సి నాయకులు వల్లపు దాస్ రాజు, చనగాని వీరప్రసాద్, లింగయ్య, గండు ఎల్లయ్య, కామల్ల పీటర్, బెల్లంకొండ రఘు, చనగాని వెంకన్న, బెల్లంకొండ రవి, తిరపయ్య, నరసింహారావు, వెంకటి, బిక్షం, బాలయ్య, నాగరాజు, రాంబాబు, శ్రీను నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

*గరిడేపల్లి జనవరి 29 ప్రభాతవార్త*

: మండల కేంద్రమైన గరిడేపల్లి లో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ చిత్రపటానికి బుధవారం మండల ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డులు అందజేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. మందకృష్ణ కి కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డు ఇవ్వడం పట్ల దళిత జాతికి గౌరవం దక్కినట్లు అయిందని వారు తెలిపారు. కార్యక్రమంలో భీమ పంగు శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంద బిక్షం జిల్లా నాయకులు కడప దేవాదానం ఎడవెల్లి బాటసారి ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు పిట్ట పిచ్చయ్య తెలుగుదేశం పార్టీ




మండల అధ్యక్షులు కీసరి నాగయ్య, టి ఏ ఎస్ నాయకులు మన్సూర్ అలీ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అమరారపు అబ్రహం తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి

*చింతలపాలెం (ప్రభాత వార్త) జనవరి 29:*

మండలంలో నీ అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రేబల్లె గ్రామంలో మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నుండి మంజూరైన 7 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్ల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు.. కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఏఈ గోపి, గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల సైదిరెడ్డి, హుజూర్నగర్ విలీగి। అధ్యక్షుడు



గడ్డం రాజశేఖర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి నర్రా కపిల్, మాజీ ఎంపీటీసీ అంజయ్య, శంకరాచారి,దేశినేని రామారావు, సంగు సైది హుస్సేన్, బత్తుల వెంకటేశ్వర రెడ్డి, బుర్రి కొండల్ రెడ్డి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నివారణ మందులతో సాధ్యమవుతుంది

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 29, ప్రభాతవార్త :*

రోజువారి మందులు సక్రమంగా పద్ధతి ప్రకారం వాడితే క్షయ వ్యాధిని సులభంగా తగ్గించవచ్చని డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ జయ మనోరీ అన్నారు. ఈరోజు హుజూర్ నగర్ పట్టణ పరిధిలోని గోవిందాపురం లో నిర్వహించిన నీక్షయ్ శివర్ కార్యక్రమంలో భాగంగా క్షయ నిర్ధారణ పరీక్షల శిబిరంలో మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉన్న రాత్రివేళలో జ్వరం, బరువు తగ్గటం, కల్లెలో రక్త జీరలు కనపడినట్లయితే క్షయ వ్యాధిగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాలని కోరారు. ఎవరికైనా క్షయ వ్యాధి నిర్ధారణ అయినట్లయితే రోగికి ఉచితంగా మందులు అందించడం జరుగు తుందన్నారు.చికిత్స కాలంలో రోగి పోషకాహార నిమిత్తం సొంత ఖర్చులతో నిక్షయ్ మిత్ర స్థానిక హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ 800 రూపాయల విలువ గల కీట్ ను చికిత్స పూర్తయ్యే వరకు అందిం చనునట్లు తెలియ జేశారు. ఒక క్షయ రోగి నిర్లక్ష్యంగా వ్యవహ రించి నట్లయితే



సంవత్సరానికి ఆ ప్రాంతంలో 12 నుంచి 15 మందికి క్షయ వ్యాధిని వ్యాప్తి చేసే అవకాశం ఉన్నందున ఎవరికైనా వ్యాధి ఉన్నట్లయితే ప్రజలు సమీప ఆశా కార్యకర్త లకు సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం అధికారి ఉమా, మెడికల్ ఆఫీసర్ వేణుగోపాల్, కమ్యూని టీ హెల్త్ ఆఫీసర్లు పద్మ, సుమిత్ర, కౌన్సిలర్ సౌజన్య, పీహెచ్ఎన్ నూర్జహాన్, సూపర్ వైజర్ పద్మ, ఎల్ టి రమేష్,హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, శ్రీనివాస్, లక్ష్మి ,వరలక్ష్మి, వెంకన్న, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నుల పంపిణీ

*నేరేడుచర్ల జనవరి 29 ప్రభాతవార్త*



సినిమా హీరోలైన చిరంజీవి పవన్ కళ్యాణ్ కుటుంబంపైగల అభిమానంతో సినీ హీరోల తల్లి అంజనాదేవి పుట్టినరోజు సందర్భంగా బుధవారం నేరేడుచర్లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సరికొప్పుల నాగేశ్వరరావు స్పందన జూనియర్ కళాశాల లో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పెన్నులను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు ఎం జె ఎఫ్ కట్టా శ్రీనివాస్ రెడ్డిక్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి క్లబ్ ఉపాధ్యక్షులు గుండా సత్యనారాయణ సభ్యులు నీలా శ్రీనివాస్ బోనగిరి అంజయ్య చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి చిత్రం విశ్వనాథ్ బుద్ధారెడ్డి కళాశాల అధ్యాపకులు ఆంజనేయులు శ్రీధర్ ప్రభాకర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## నేరేడుచర్లలో అమావాస్య అన్నదానం

*నేరేడుచర్ల జనవరి 29 ప్రభాతవార్త*



నేరేడుచర్లలో బుధవారంశ్రీ వాసవి కాన్యకా పరమేశ్వరి సేవా కమిటి అధ్వర్యంలో అమావాస్య సందర్భంగా ప్రధాన కుడలివద్ద 500 మందికి దాతల సహకారంతో అన్నదానం చేశారు, ఈ కార్యక్రమములో సోమప్ప ఆలయ కమిటీమాజి చైర్మెన్ రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ శ్రీనివాసరావు వుటుకూరి నటరాజు రాచకొండ రవి రాచకొండ సురేశ్ జగిని సురేశ్ పోతుగంటి సత్యం గుండా సత్యనారయణ పారేపల్లి అశోక్ పాల్వాయి కృష్ణ ముర్తి గజ్జల కోటేశ్వరరావు నీలా శ్రీను నిలా రాంమూర్తి చందాకిషన్ కట్టమురి మధు తాళ్లురి శ్రీను కందిబండ హరిప్రసాద్ కందిబండ నాగేశ్వరావు పగిడిమర్రి వాసు గరిణెవాసు కంది బండ సురేష్ కందిబండ సైదయ్య విరమళ్ల శ్రీను పాల్వాయి గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయండి

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 29, ప్రభాతవార్త:*

జనవరి 31న వరంగల్ పట్టణం లోని హంటర్ రోడ్డులో గల సంతోషిమాత దేవాలయం వద్ద గల ఐరన్ అండ్ సిమెంట్ సిండి కేట్ కార్యాలయంలో జరగ నున్న బీసీ హక్కుల సాధన సమి తి రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. బుధవారం హుజూర్ నగర్ లో బీసీ హక్కుల సాధన సమితి ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కొరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్న బీసీ సంఘా లన్నీ ఐక్యమై, ఉద్యమించాల్సి న సమయం ఆసన్న మైందని అన్నారు. గత కొంతకాలంగా రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ఉద్య మాలు ఊపందు కుంటున్నా యని, గతంతో పోల్చుకుంటే బీసీల మధ్య ఐక్యత మరియు సఖ్యత ఏర్పడుతోందని ఇది హర్షించదగ్గ పరిణామం అని ఆయన అన్నారు. 31న వరంగల్లో జరిగే బీసీ హక్కుల సాధన సమితి సమావేశాల్లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ తోపాటు విద్యా వైద్య ఉద్యోగ ఉపాధి మరియు ఉద్యోగుల ప్రమోషన్ల రిజర్వేషన్ల దామాషా పద్ధతిలో ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారమే కేటాయింపులు జరగాలని కోరారు.వచ్చే నెలలో ప్రవేశపెట్టనున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ లో కూడా 92 శాతంగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీల అభివృద్ధి కొరకు కేటాయించాలని డిమాండ్ చేశారు అందుకు అనుసరించిన వ్యూహాల గురించి పోరాటాల గురించి వరంగల్ లో జరిగే సమావేశంలో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, బీసీ హక్కుల సాధన సమితి నాయ కులు యల్లావుల రమేష్, జక్కు ల శ్రీనివాస్, జక్కుల రమణలు పాల్గొన్నారు



## భేటీ బచావో బేటి పడావో శతాబ్ది ఉత్సవాలు

***తుర్కపల్లి, జనవరి 29 ప్రభాతవార్త***

బేటి బచావో బేటి పడావో శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా మహిళా సాధికారిక బృందం, జిల్లా మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్దుల శాఖ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా జెండర్ స్పెషలిస్టులు భార్గ, నికిత లు మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన పిసిపిఎన్డిటి చట్టాలు, లింగ వివక్షత, గృహహింస చట్టాలు, మహిళా ఆర్థిక అభివృద్ధి ,సుకన్య సమృద్ధి యోజన పథకం ,మహిళా సంఘాల యొక్క ప్రయోజనాలు, పి ఎంఈజిపి పథకాల గూర్చి వివరించారు. అత్యవసర సమయాల్లో ఉపయోగించు ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్లు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లు181,1098



,వృద్దులకు 14567 సైబర్ క్రైమ్ 1930 గురించి తెలిపారు. ఆడబిడ్డ పుట్టిన సందర్భంగా జన్మించిన పాప పేరు పై ప్రతి ఒక మొక్కను నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుహాసిని ,ఎంపీహెచ్ఏ జానీ పాషా, అంగన్వాడీ టీచర్లు పుట్ట సునీత, తోట భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు వరమ్మ ,వరలక్ష్మి, బాలింతలు, గర్భిణీలు, మహిళలు పాల్గొన్నారు




## మంగళ్ళ మైసమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ

***బీబీనగర్ జనవరి 29, ప్రభాతవార్త:***

మండలంలోని కొండమడుగు మెట్టు వద్దగల శ్రీ మంగళ్ళ మైసమ్మ ఆలయం వద్ద అమావాస్య ఆదివారం సందర్భంగా జగిని నాగమణి మధుసూదన్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్లు గార్లపాటి కృష్ణమూర్తి గుప్తా, దేశం శ్రీనివాస్ గౌడ్, జగిని ఆంజనేయులు, మహేష్, సత్యనారాయణ గుప్త, కనక బోయిన రాజ మల్లేష్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్,



మాదిరెడ్డి శివరాంరెడ్డి, చెరుకు భాస్కర్ గౌడ్, రమేష్ సింగ్, ఈశ్వర చారి, ఆదెపు ఆంజనేయులు, కడెం శ్రీకాంత్, మీసాల నరసింహ్మా, బాల నరసింహ గౌడ్, పరమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

***ఆలేరు, జనవరి 29 ప్రభాతవార్త***



ఆలేరు పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయం వద్ద అమావాస్య పురస్కరించుకొని బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని దివిజా ఫౌండేషన్ చైర్మన్ పటేల్ వంశీకృష్ణారెడ్డి నిర్వహించారు .ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు భక్తులు తనకు అనుకూలంగా ఉన్న రోజు అన్నదాత కోసం భాగస్వామ్యం కావాలని కోరారు అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఆలయంలో గోమాత గ్రాసంకు దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో శ్రీధర్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొండ బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

***భువనగిరి రూరల్ జనవరి 29 ప్రభాతవార్త:***

పట్టణ కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు బుధవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి దశ తెలంగాణ ఉద్యమకారుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా పోరాడిన మహోన్నతమైన వ్యక్తి, రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన పోరాట యోధుడు కీర్తిశేషులు వచ్చాక కొండ లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసి తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. ఈ



కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిక్కా వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు వంగరి బాల్ నర్సయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బింగి వైకుంఠం, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీధర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లందాసు ఆదినారాయణ, జిల్లా కోశాధికారి శ్రీరామ్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సిబ్బంది వేతనాలు చెల్లించాలి

***మోటకొండూర్ జనవరి 29 ప్రభాతవార్త***



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బంది ఏపీవో, టి ఏ లు, ఈసీ,సి ఓ లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నామని వేతనాలు వెంటనే మంజూరు చేయాలని ఈ జి ఎస్ సిబ్బంది మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇందిరకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అరుణకుమారి, ఈసి గోవర్ధన్ ,టి ఏ లు మంగ, చంద్రమోహన్ ,స్వామి ,కంప్యూటర్ ఆపరేటర్లు సిద్ది మల్లేష్ ,అలివేలు, ఫీల్డ్ అసిస్టెంట్లు రమేష్ ,యాకూబ్ ,సిద్దిరాజ్ పుష్ప ,పద్మ ,ఉపేంద్ర,శ్రీశైలం ,శేఖర్ రెడ్డి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ అధికారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

***భువనగిరి, జనవరి 29 ప్రభాతవార్త***

పశుసంవర్ధక శాఖ అధికారుల సంఘం (టీజీ వి ఏ ఎస్ ఎస్ ఏ )2025 సంవత్సర డైరీ క్యాలెండర్ ను బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి కృష్ణ, రాష్ట్ర టీజీ ఒక్కోశాధికారి ఏం. ఉపేందర్ రెడ్డి, టీజీవో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సి జగన్, అసిస్టెంట్ డైరెక్టర్లు డాక్టర్ కే గోపిరెడ్డి, జిల్లా పశువైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ పూదోట శ్రీకాంత్, పశు వైద్యుల సంఘం రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం. శ్రీధర్ రెడ్డి, జిల్లా పశువైద్యులు డాక్టర్ ఆర్ సి రెడ్డి, డాక్టర్ ఎం. చంద్రారెడ్డి, డాక్టర్ పి చైతన్య, డాక్టర్ ఎం ప్రత్యూష,



డాక్టర్ కే గిరి, డాక్టర్ వృద్వి, డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ వెంకన్న, డాక్టర్ యాకోబు, డాక్టర్ నవీన్ రెడ్డి, డాక్టర్ భాస్కర్, డాక్టర్ ప్రగతి లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన

***మోటకొండూర్ జనవరి 29***

ఎస్ ఐ ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ఫోన్ లలో నకిలీ యాప్ లను ఓపేన్ చేయవద్దని,వ్యక్తిగత ఓ టి పి లు ఎవరికి షేర్ చేయవద్దని తెలిపారు .ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మోటకొండూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సౌర విద్యుత్ యూనిట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

***హుజూర్ నగర్ రూరల్, జనవరి29, ప్రభాతవార్త:***

మండలంలోని బురుగడ్డ శివారులో ని ప్రభుత్వ భూమిలో సౌర విద్యుత్ యూనిట్ ఏర్పాటుకు అనువైన స్థలాలను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి వి అప్పారావు బుధవారం పరిశీలించినట్లు ఇంచార్జి ఎంపీ డివో లావణ్య తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సౌర విద్యుత్ యూనిట్ ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నట్లు ఎంపీ డివో చెప్పారు . స్థల పరిశీలన లో పంచాయితీ కార్యదర్శి పి పద్మ, డిపియం ఐబి లక్ష్మినారాయణ , విద్యుత్ శాఖ ఏఈ రాంప్రసాద్, ఏ పి యం స్వరూప రాణి, సి సి పరిమిళ, ఆర్ ఐ షరీఫ్ , జూనియర్ అసిస్టెంట్ శ్రీను , వి ఓ ఏ సైదులు తదితరులు పాల్గొనారు .



# దూషించిన కేసులో ఆరు నెలలు జైలుశిక్ష

***గరిడేపల్లి జనవరి 29 ప్రభాతవార్త***

మండలంలోని కుతుబ్బిషాపురం గ్రామానికి చెందిన గుండా లింగయ్య అనే వ్యక్తికి బుధవారం నల్గొండ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఎన్ రోజా రమణి ఆరు నెలలు జైలు శిక్ష మూడు వేల రూపాయల జరిమానా విధించారు. కుతుబ్బిషాపురం గ్రామానికి చెందిన నకరికంటి వెంకటయ్య అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన గుండా లింగయ్య అనే వ్యక్తి దవ్వు కొట్టే విషయంలో గొడవపడి వెంకటయ్యను దూషించి దాడి చేసేందుకు ప్రయత్నించగా వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2019లో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి అప్పటి గరిడేపల్లి ఎస్సై సైదులు గుండా లింగయ్య పై కేసు నమోదు చేశారు. అనంతరం కోదాడ డిఎస్పి సుదర్శన్ రెడ్డి, రఘు లు ఈ కేసును దర్యాప్తు చేసి కోర్టుకు చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో వెంకటయ్యను దూషించిన విషయం రుజువు కావడంతో లింగయ్యకు ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తూ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎన్ రోజా రమణి తీర్పు వెల్లడించారు. ఈ కేసులో మంచి ప్రతిభ కనబరిచిన అప్పటి ఎస్ ఐ సైదులు,కోర్టు కానిస్టేబుల్ బొద్దుపల్లి సైదులును అధికారులు అభినందించారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందడంతో ఆనందంలో గిరిజనులు

*నూతనకల్.. జనవరి 29 ప్రభాత వార్త..*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని నిరుపేదలకు అందిస్తున్న ఆత్మీయ భరోసా పథకం కు ఎంపికైన లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలో తమ నగదు జమ కావడంతో బుధవారం మండల పరిధిలోని బక్కహేమ్లా తండా గిరిజనులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనందంతో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి లతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించి పండుగ జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే హరిజన గిరిజనులు,బలహీనవర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. మండలంలోని బక్కహేమ్లా తండా గ్రామపంచాయతీ గిరిజన వాసుల కళ్ళలో ఆనందం నింపడానికి బక్క హేమల తండా గ్రామపంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడానికి తుంగతుర్తి శాసనసభ్యులు మం.దుల సామేల్ ప్రత్యేక చొరవ తీసుకోవడం వలన మా కల సాకారమైందని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడు శంకర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు పాతులోతు దామోదర్ నాయక్,గుగులోతు వీరన్న నాయక్, సాయి,మూడ్ రవి నాయక్,కె.బాణ్య నాయక్, సాయి వెంకన్న,జి వెంకన్న,డి.మహేష్, లబ్ధిదారులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

*.నూతనకల్.. జనవరి 29 ప్రభాతవార్త.*

.రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలు జరగకుండా కాపాడబడాలని స్థానిక ఏ ఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై రోడ్డు భద్రత నియమాలపై, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ధరించి బైకులను నడపాలని,కారు,జీపు వంటి వాహనాలను నడిపేవారు సీటు బెల్టును కచ్చితంగా ధరించాలని,రోడ్డు నియమ నిబంధనలను అనుసరించి ప్రయాణించాలని అలాంటప్పుడే ప్రమాదాలను



నివారించవచ్చని సూచించారు.సైబర్ నేరగాళ్ల మోసాలకు ఎవరు గురి కావద్దని, మొబైల్ లోని వాట్స్అప్ లలో జాగ్రత్తగా ఉండాలని,సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే 1930 కి ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు, ప్రయాణికులు,పోలీస్ సిబ్బంది సాజిత్, వెంకటేష్, త్రివేణి, దామోదర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ మండల సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలి

*మోతె... జనవరి 29 ప్రభాత వార్త*

.. మండల కేంద్రంలో ఈనెల 31న నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్ అన్నారు . బుధవారం మండలంలోని హుస్సేనాబాద్ గ్రామం లో మాజీ ఎంపీపీ అరె లింగారెడ్డి నివాసంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందనీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పార్టీ కోసం శ్రమించే ప్రతి ఒక్క కార్యకర్త కోసం,పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుంధని,త్వరలో నిర్వహించే స్థానిక సంస్థలు , పంచాయతీ ఎన్నికల్లో పార్టీ శ్రేణులను సిద్దం చేయడమే లక్ష్యంగా జరిగే ఈ సమావేశానికి మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల బి ఆర్ ఎస్ పార్టీ



నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏలురి వెంకటేశ్వరరావు, యూత్ అధ్యక్షులు జానీ పాషా, మండల నాయకులు నూకల శ్రీనివాస్ రెడ్డి, నవీల రామకోటి, గూగులోతు శంకర్ నాయక్, దేవల నాయక్, పల్సు మాల్సూర్, మైనపాటి శ్రీనివాస్ రెడ్డి, సాజ్యు నాయక్, వడ్డె వీరయ్య, మారయ్య, జిల్లెపల్లి ముత్తయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేయాలి

*మోతె.. జనవరి29 ప్రభాతవార్త.*

..ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేసి,పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని , తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బుధవారం ఈజీఎస్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ శ్రీహరి, టెక్నికల్ అసిస్టెంట్లు ఉమ్లా నాయక్ ,సురేష్ ,సిహెచ్ రామయ్య కంప్యూటర్ ఆపరేటర్లు శ్రీనివాస్, మన్సూర్ , ఫీల్డ్ అసిస్టెంట్లు లక్ష్మయ్య ,నగేష్, ఉప్పయ్య ,సంధ్య తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే ఆశీర్వాదం పొందిన సాయికుమార్

*నాగారం జనవరి 29 ప్రభాతవార్త*



నాగారం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్ తన పుట్టినరోజు ను పురస్కరించుకొని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం పొందారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో సోషల్ మీడియా అది కీలకపాత్ర అని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోడుసు లింగయ్య కన్నెబోయిన వెంకట బిక్షం ఏలమకంటి సోమయ్య మంగదుడ్ల దశరథ కన్నెబోయిన అంజయ్య గద్దల సైదులు దున్నపోతుల చంద్రశేఖర్ యాకస్వామి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేట వార్త

# అంగన్వాడి స్కూల్ పిల్లలకు కుర్చీలు బహుకరణ

*తిరుమలగిరి జనవరి 29 ప్రభాతవార్త.*



తిరుమలగిరి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ నాగచారి కుమారుడు. విశ్వ తేజ జన్మదిన సందర్భంగా బీసీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో 20 మంది విద్యార్థులకు 20 చైర్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ అంగన్వాడి సూపర్వైజర్ కందుకూరి మంగమ్మ. అధ్యక్షుడు సావాని సోమేష్, సెక్రెటరీ గణేష్, కోశాధికారి . రమేష్. లయన్ సభ్యులు వెంకటేశ్వర్లు, రామచంద్రన్ గౌడ్, కందుకూరి లక్ష్మయ్య, సుందర్, లక్ష్మణ్, శ్రీనివాస్ అయితే శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్స్ శోభ తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకాలకు భూసేకరరాష్ట్ర భూసేకరణ

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*




జిల్లాలోని నాలుగు కొత్త ఎత్తిపోతల పథకాలకు భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని రేవెన్యూ,ఇరిగేషన్ అధికారులతో కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. బుధవారం సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ సమావేశ మందిరము నందు ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన నాలుగు ఎత్తిపోతల పథకాలైన, బెట్ట తండా లిఫ్ట్ ఇరిగేషన్ పాలకీడు మండలం, రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం చింతలపాలెం మండలం, రెడ్ల కుంట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కోదాడ మండలం, ఉత్తమ్ పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ అనంతగిరి మండలం చెందిన నాలుగు ఎత్తిపోతల పథకాలు జిల్లాకు మంజూరు అయ్యాయని, వీటి ఏర్పాటు కొరకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేసి ఇరిగేషన్ శాఖకు అప్పగించాలని అలాగే ఇరిగేషన్ అధికారులు ఈ నాలుగు ఎత్తిపోతల పథకాల పనులు త్వరగా పూర్తి చేయవలసిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు ఇరిగేషన్ ఎస్సీ శివ ధర్మ తేజ ఈ కోదాడ సత్యనారాయణ ఈ హుజునగర్ రామకిషోర్ డీఇఓ ప్రేమ్చంద్ భూ సేకరణ విభాగం సూపర్ సీనియర్ అసిస్టెంట్ ఆకాష్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

*మోత్కూర్ జనవరి 29 ప్రభాతవార్త.*

యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు కారు పోతుల వెంకన్న తండ్రి కారు పోతుల యాకయ్య బుధవారం మధ్యాహ్నం అనారోగ్య కారణంగా మృతి చెందాడు మృతుని కుటుంబాన్ని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డి మృతుడు యాకయ్య పార్థివ దేహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు మృతుని కుటుంబాన్ని పరామర్శించి కార్పోతుల వెంకన్న కుటుంబానికి అండగా ఉంటామని ఆయన తెలిపారు పార్టీ పరంగా ఆ కుటుంబాన్ని ఆదుకొని అండగా నిలుస్తామని ఆయన అన్నారు

# గద్దర్‌ను విమర్శించడం అంటే తెలంగాణ సమాజాన్ని, ఉద్యమాన్ని కించపర్చినట్టే

## డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలక్రిష్ణ

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 29 ప్రభాతవార్త*

కేంద్ర హోం శాఖా సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ప్రజా యుద్ధనౌక గద్దర్‌ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆ వ్యాఖ్యలను బే షరతుగా వెనక్కు తీసుకోవాలని బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలక్రిష్ణ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సాహిత్య కళారూపం ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్య పరుస్తూ పోరాడిన ప్రజా గాయకుడు గద్దర్ అని, గద్దర్‌పై అర్థరహితంగా వ్యాఖ్యానించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి కరంటోతు భిక్షపతి నాయక్, ఏపూరి సతీష్, కత్తుల లక్ష్మయ్య, కరంటోతు శ్రీరామ్ నాయక్, కరంటోతు బంస్సీ నాయక్, గోపి నాయక్, కురిమిద్దె యాదయ్య, మంచాల ఇమాలి, కరంటోతు రాంసింగ్ తదితరులున్నారు.



## నిరుపేద కుటుంబానికి మాజీ ఎమ్మెల్సీ కర్నె ఆర్థిక సహాయం

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 29 ప్రభాతవార్త*

ఆపద సమయంలో నేనున్నానంటూ మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ నిరంతరం పేదల పక్షాన నిలబడుతున్నాడని బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తెలంగాణ భిక్షం అన్నారు. నారాయణపురంకు చెందిన సోమనబోయిన అశోక్ యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కర్నె ప్రభాకర్ మృతుని దశదిన కర్మకు క్వింటా బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను గ్రామశాఖ అధ్యక్షులు తెలంగాణ భిక్షం, చిలువేరు భిక్షపతి, బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాచకొండ గిరి, గుండమల్ల సతీష్‌కుమార్, ఎడ్ల సత్తయ్య, బొమ్మనగోని రమేష్, సంద శ్రీకాంత్; బండి సుధాకర్, సోమనబోయిన చంద్రశేఖర్ యాదవ్, లింగ స్వామి యాదవ్, శంకర్ బాబు, నిరంజన్ తదితరులున్నారు.



## బిఆర్ఎస్ పెద్దలను కలిసిన పల్లె సంతోష్ గౌడ్

*రాజపేట, జనవరి 29 ప్రభాతవార్త*



రాజపేట మండల టిఆర్ఎస్ యువజన సంఘ అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ నల్గొండ రైతు మహాధర్నా లో పాల్గొన్న టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు లతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసారు

## కుష్టివ్యాధిపై అవగాహన సదస్సు

*దుగ్గొండి, జనవరి 29, ప్రభాతవార్త*

సమాజంలో కుష్టి వ్యాధి గ్రస్తులను చేరదీసి మనోధైర్యం కల్పించాలని డిప్యూటి ఫారామెడికల్ అధికారి జయరాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం కుష్టివ్యాధిపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు కుష్టివ్యాధిపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. అంగన్‌వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు కలిసి కుష్టివ్యాధిపై అవగాహన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డా. రాకేష్, హెల్త్ ఎడ్యూకేటర్ వసంత, హెచ్ఈవో సాంబయ్య, సీహెచ్‌వో సలోమి, పిహెచ్ఎన్ మనోజ, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## రఘునాథపురంలో అన్నదానం నిర్వహించిన ఇమ్మడి శ్రీనివాసులు

*రాజాపేట, జనవరి 29 ప్రభాతవార్త*

రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద బుధవారం అమావాస్య సందర్భంగా పెద్దల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మొదటగా ఆలయంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం ముందు ప్రత్యేక టెంట్ వేసి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టగా సుమారు 500 మంది అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం నిర్వహణ పట్ల పలువురు ప్రత్యేకంగా అభినందించారు. రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఆర్యవైశ్య సంఘ భవనం వద్ద రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు ఉప్పల సిద్ది లింగం పర్యవేక్షణలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. యాదగిరిగుట్టకు చెందిన ఇమ్మడి శ్రీనివాసులు తన తల్లిదండ్రులు ఇమ్మడి గండెమ్మ చంద్రయ్య, భార్య లత ల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం ఇమ్మడి శ్రీనివాసులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. రాజపేటలో జరిగిన కార్యక్రమంలో సింగారం గ్రామానికి చెందిన పెద్ది సిద్దయ్య స్వీటు దాతగా అందజేశారు. మార్త వెంకటేశం, పొద్దుటూరి మహేష్, మార్త జగదీశ్వర్, ఉప్పల శ్రీనివాసులు, పెద్ది సంతోష్ బెజుగం శ్రీనివాసులు పుల్లూరు శ్రీనివాసులు, నాల్ల శేఖర్, బెజగం చంద్రశేఖర్, పులిగిల్ల శ్రీనివాసులు, నంగునూరి రాజేశ్వర్, ఉమ్మడి శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింలు, నంగునూరు రాజు తదితరులు పాల్గొన్నారు

## అన్నపూజ, పలరసాలు, సప్తవర్ణాలతో బోలా శంకరుడికి అభిషేకాలు.

*రాజాపేట, జనవరి 29 ప్రభాతవార్త.*

రాజపేట మండల కేంద్రంలోని మహిమాన్విత, అతి పురాతన మైన, కోరిన కోరికలు తీర్చే సకల దేవతా నిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో మాస శివరాత్రి పురస్కరించుకొని మంగళవారం రాత్రి పరమశివుడికి విశేష పూజలు జరిగాయి. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్త ఆధ్వర్యంలో ఆలయ ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు పర్యవేక్షణలో దాతల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. నాళ్ల శేఖర్ పద్మ దంపతులు, రంగ నర్సింలు లక్ష్మి దంపతులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనగా ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో భజన భక్తి గీతాలతో మార్మోగింది. శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక లఘు రుద్రాభిషేకం, వివిధ పలరసాలతో సప్తవర్ణాలతో అభిషేకాలు అన్నపూజ ఇతర విశేష పూజలు జరిగాయి. భక్తులచే అభిషేకాలు, తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో బల్ల దామోదర్, బిర్రు శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ, కూనూరు భిక్షపతి, నంగునూరు రాజు, పెద్ది సంతోషిని, ఉప్పల స్వప్న, మా శెట్టి శ్రీనివాసులు శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ వార్త

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*చౌటుప్పల్, జనవరి 29 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెంకు చెందిన పిల్ల మారయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ రాజీవ్ స్మారక భవన్ ట్రస్టు చైర్మన్ డా॥రావుల మాధవరెడ్డి సహకారంతో సమకూర్చిన రూ.15 వేల నగదును బుధవారం మృతుని కుటుంబానికి ట్రస్టు కార్యదర్శి ఎం.ఎ.ఖయ్యూం, సభ్యులు నల్ల నర్సింహులు అందజేశారు. అదే విధంగా లింగారెడ్డిగూడెంకు చెందిన పుర్రు ముత్తయ్యకు సమకూర్చిన రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు ఊదరి నర్సింహ, ఎర్రగోని లింగస్వామి, బండమీది ఎల్లయ్య, బండమీది వెంకటేశం, కళ్లెం దయాకర్‌రెడ్డి, సుర్కంటి వెంకట్‌రెడ్డి, కొరగోని లింగస్వామి, ఊదరి యాదయ్య, ఆరుట్ల యాదయ్య, బోదుల శంకరయ్య తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*చౌటుప్పల్, జనవరి 29 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెంకు చెందిన పిల్ల మారయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ రాజీవ్ స్మారక భవన్ ట్రస్టు చైర్మన్ డా॥రావుల మాధవరెడ్డి సహకారంతో సమకూర్చిన రూ.15 వేల నగదును బుధవారం మృతుని కుటుంబానికి ట్రస్టు కార్యదర్శి ఎం.ఎ.ఖయ్యూం, సభ్యులు నల్ల నర్సింహులు అందజేశారు. అదే విధంగా లింగారెడ్డిగూడెంకు చెందిన పుర్రు ముత్తయ్యకు సమకూర్చిన రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు ఊదరి నర్సింహ, ఎర్రగోని లింగస్వామి, బండమీది ఎల్లయ్య, బండమీది వెంకటేశం, కళ్లెం దయాకర్‌రెడ్డి, సుర్కంటి వెంకట్‌రెడ్డి, కొరగోని లింగస్వామి, ఊదరి యాదయ్య, ఆరుట్ల యాదయ్య, బోదుల శంకరయ్య తదితరులున్నారు.

## శివరామయ్య శాస్త్ర చిత్రపటానికి నివాళి

*కూసుమంచి, జనవరి 29 (ప్రభాతవార్త)*

: ఇటీవల కాలంలో కూసుమంచి మండల కేంద్రంలో అకాల మరణం చెందిన పురోహితుడు శివరామయ్య శాస్త్రి కుటుంబ సభ్యులను ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ముందుగా శివరామయ్య శాస్త్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులైన రిటైర్డ్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ దేవులపల్లి ఆంజనేయ శర్మ, కూసుమంచి శివాలయ అర్చకులు శేషగిరి శర్మ,నమస్తే తెలంగాణ విలేకరి రమణ లను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీతోపాటు కూసుమంచి సర్కిల్ సిఐ సంజీవ్, కూసువ ంచి,నేలకొండపల్లి ఎస్ఐ లు నాగరాజు,సంతోష్ లు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

*హుజూర్ నగర్ రూరల్, జనవరి29, ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే మెరుగైన ఫలితాలను సాధించవచ్చని ఎంఈవో బి సైదానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కరక్కాయలగూడెం జడ్పీ హైస్కూల్లో పదవతరగతి స్టూడెంట్స్ కోసం గణిత ఉపాధ్యాయుడు నరేష్ తయారు చేసి ముద్రించిన మ్యాథ్స్ స్టడీ మెటీరియల్ ను విద్యార్థులకు అందజేశారు. ఈ సంధర్భంగా ఏంఈవో మాట్లాడుతూ విద్యార్థులకు 10వ తరగతి పరీక్షల్లో మార్కులు కీలకమని విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్‌ను చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. పదవతరగతి గణితానికి సంబంధించిన అన్ని అంశాలు సులభంగా అర్థమయ్యేటట్లు రూపొందించి



విద్యార్థులకు ఉచితంగా అందజేయడం అభినందనీయమని మండల విద్యాధికారి బి సైదా నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లం వెంకటేశ్వర్లు, వి రామకృష్ణ, ఎం నాగ మోహన్ రావు, వి నరేష్, ఆర్ శ్రీనివాస రావు, డి నెహ్రూ నాయక్, ఆర్ వీరస్వామి, వి మైసయ్య, జె జయరాం, వి విజయ కుమారి ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## నేడే తుంగతుర్తి లో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

*తుంగతుర్తి జనవరి 30 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నిలబెట్టుకోలేక పోయిన సందర్భంగా నేడు తుంగతుర్తిలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు 420హామీలు 6గ్యారంటీలు అని ప్రజలను నమ్మించి అధికారానికి వచ్చి 420రోజు లౌతున్నప్పటికి నేటికీ ఏఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. పార్టీ కార్యనిర్వాక అధ్యక్షులు కేటీఆర్ పిలుపు మేరకు రేపు



ఉదయం 11గం లకు తుంగతుర్తి నియోజకవర్గకేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ హాజరవుతున్నందున పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపగాని వెంకన్న. లతీబ్. వెంకటేష్.. పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వేయి గొంతులుఖి విజయవంతం చేయాలి

*అడ్డగూడూరు, జనవరి 29 ప్రభాతవార్త:*



ఫిబ్రవరి 7న హైదరాబాద్ నిర్వహించే లక్ష డప్పులు వేయి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రమేష్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం అడ్డగూడూరు పట్టణ కేంద్రంలో టీఎమ్మార్పీఎస్ ఆదేశాల మేరకు ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలెంల పరుశరాములు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాదిగ ఉపకులాల ముఖ్య కార్యకర్తల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాదిగల ఉపకులాల వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈకార్యక్రమాన్ని మండలంలోని ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున మాదిగలు, ఉపకులాలు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు ఇటికాల అంజయ్య, బోడ వెంకటయ్య, ఈదుల బాబు, బోనాల మహేందర్, నిర్మాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం) రెవెన్యూ గ్రామానికి రైతు భరోసా నిధులు మంజూరు

*ఆత్మకూరు(ఎం) జనవరి 29 ప్రభాతవార్త:*

ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాడే గ్రామంగా మండలంలోని తిమ్మాపురం గ్రామాన్ని గుర్తించినప్పటికీ రెవెన్యూ గ్రామం లేకపోవడంతో ఆత్మకూరు(ఎం) గ్రామాన్ని రెవెన్యూగా ప్రమాణికాన్ని తీసుకున్నారు. ఆత్మకూరు(ఎం) రెవెన్యూ గ్రామ పరిధిలోని 1771 మంది రైతులకు గాను 4861 ఎకరములకు రూ.2,91,66280 కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

*ఆత్మకూరు(ఎం) జనవరి 29 ప్రభాతవార్త:*

మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన తోనుపూనూరి లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. వారి కుటుంబానికి కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎరుకల యతీశ్వర్, ఉదయ్ కిరణ్, వెంకట్ రెడ్డి, మాధవరెడ్డి, బుచ్చిరెడ్డి, దుర్గయ్య, శ్రీను, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగణపతిస్వామి వారికి వైభవంగా అభిషేకములు, అర్చనలు

*మేళ్లచెరువు జనవరి 29 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఅరకల గణపతి దేవాలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయ గణపతి దేవాలయంలో పంచామృత అభిషేకములు, సహ స్రనామ అర్చనలు, పారాయణములు, హోమములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చ నలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార క్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, స్వర్ణ యా జివెంకటనారాయణ, వామదే పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలి

**- స్థానిక ఎన్నికల్లో సమిష్టిగా పని చేయాలి**

**- బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల శ్రీనివాసరెడ్డి**

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 29 ప్రభాతవార్త*



రాబోయే స్థానిక గ్రామ పంచాయితీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల్లో నాయకులంతా సమిష్టిగా పనిచేసి అధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోట్లాది రూపాయలతో రోడ్లు, లిఫ్టులు, ప్రభుత్వ కార్యాలయాలతోపాటు ఎన్నో అభివృద్ధి కా ర్యక్రమాలతో తెలంగాణ రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళుతున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభివృద్ధిని నాయకులు, కార్యకర్తలు గడప గడపకు తీసుకు వెళ్లి ఎన్నికల్లో ఎకు ్కవ స్థానాలు సంపాదించి మంత్రికి కానుకగా ఇవ్వాలని కోరారు.

## ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ కు మేం పూర్తిగా వ్యతి

*చింతలపాలెం ( ప్రభాత వార్త) జనవరి 29 :*

ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తి పోతల పథకంకు తాము పూర్తిగా వ్యతిరేకం అని రైతులు అన్నారు.. బుధవారం మండల కేంద్రంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశనికి హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు హాజరయ్యారు.. ఈ సందర్భంగా రైతులు తమకు ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ వద్దని ఆర్డీవో కు వినతి అందించారు..ఉన్నటువంటి లిఫ్ట్ లను మరమ్మతులు చేసి రైతులకు నీరందించాలని కోరారు.. కొత్తగా నిర్మించబోయే లిఫ్ట్ కు పంటలు పండించుకునే పొలాలను ఇవ్వమన్నారు..రైతులు వద్ద నుండి వినతి అందుకున్న ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులు అందించిన అభ్యంతరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు..

## పైలెట్ ప్రాజెక్టు గ్రామంలో రైతు భరోసా నిధులు జమ

*అడ్డగూడూరు, జనవరి 29 ప్రభాతవార్త:*

మండలంలోని మానాయికుంట గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నుకొని జనవరి 26న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మూడు సంక్షేమ పథకాలను ప్రారంభించారు. మానాయికుంట గ్రామపంచాయతీ గట్టుసింగారం రెవిన్యూ గ్రామం కావడంతో ఈ రెండు గ్రామాలతో పాటు లక్ష్మీదేవికాలువ ఈ 3గ్రామాలకు చెందిన 1502 రైతుల ఖాతాలలో రాష్ట్ర ప్రభుత్వం రూ.2కోట్ల 80లక్షల 55వేల ను రైతు భరోసా పథకం కింద జమ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. అత్యధికంగా 16 ఎకరాల రైతు ఖాతాలో ఎకరాకు రూ.6వేల చొప్పున జమయ్యాయి. పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకున్న, మరో రెండు గ్రామాల్లోని రైతు భరోసా నిధులు జమ కావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఏంబీసీ లిఫ్ట్ భూభాదిత రైతులతో ఆర్డీఓ సమావేశం

*హుజూర్ నగర్ రూరల్, జనవరి29, ప్రభాతవార్త:*

చింతలపాలెం మండలం పాత వెల్లటూరు వద్ద నిర్మిస్తు న్నముక్తాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం లో భూమిని కోల్పోతున్న రైతులతో హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు వేపలసింగారం గ్రామపంచాయితీ కార్యాలయంలో బుధవారం సమావేశమయ్యారు. గ్రామంలో ని 9 ఎకరాలు కోల్పోతున్న 15 మంది రైతుల నుంచి వివరాలు ,అభ్యంతరాలను తెలుసుకున్నారు . ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. అభ్యంతరాలను, వినతులను ఉన్నతాధికారులకు పంపిస్తామని ఆర్డీఓ రైతులకు తెలిపారు. సమావేశంలో తహసీల్దారు నాగార్జునరెడ్డి , రెవిన్యూ సిబ్బంది , రైతులు ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం సహాయనిధి..

*. జనవరి 29 ప్రభాతవార్త..*



నిరుపేదలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నందిగామ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ బొర్రా మధుసూధన్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షుడిగా నర్సయ్య

*నాగారం జనవరి 29 ప్రభాతవార్త*

ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాద్లో నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుకలు బహిరంగ సభ కార్యక్రమంలో భాగంగా నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులు సంపతి నరసయ్య ఉపాధ్యక్షులుగా అందె శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా మందుల వెంకన్న కోశాధికారిగా ఆకారపు శ్రీను కార్యదర్శిగా తీగల వంశీ ప్రచార కార్యదర్శిగా కొమిరే పవన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు ఆకారపు వెంకటయ్య మామిడి మల్లయ్య పంది అవిలయ్య అందే మైనర్ పంది సుధాకర్ అందే జాని ప్రసాద్ ఎర్ర నరేష్ ఎర్ర రాంబాబు దాసరి శ్రావణ్ కుమార్ అందే రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

**-డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**

*మిర్యాలగూడ, జనవరి 29 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో




రాజ్యాంగ ఫలాలు ప్రతి పేదవాడిసంక్షేమమే లక్ష్యంగా అందించే దిశగా అందరూ పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)అన్నారు. బుధవారం స్థానిక షెడ్యూల్ కులాల ఉద్యోగుల సంక్షేమ సంఘం భవనంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్‌కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డైరీ, క్యాలెండర్ 2025ను ఆవిష్కరించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షులు మాద్దుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సేవా దృక్పథంతో సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వారికి తనవంతు సహకారం ఉంటుందన్నారు.అంతకు



ముందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విశ్రాంత ఐఏఎస్ అధికారిజె.బి.రాజు మాట్లాడుతూ విద్యతోనే వెనుకబడిన తరగతుల అభ్యున్నతి సాధ్యమని, అందుకు ఉద్యోగ సంఘాలు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జాడి రాజు, రాష్ట్ర కార్యదర్శి కందుల సందీప్, కోశాధికారి గోగుమూడి మరియన్న, గౌరవసలహాదారులు కెడి రమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రావిరాల అంజయ్య, మాజీ ఎంపిటిసి బెజ్జం సాయి, తాళ్లపల్లి రవి, ముండ్లగిరి కాంతయ్య, చిన్నపంగు గోపయ్య, రిటైర్డ్ పోలీస్ అమోస్, సూపరింటెండెంట్‌మట్టయ్య, పిడి ఎడ్విన్, పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క శైలజా, వెంకులు, బొప్పని నగేష్, బైరం నర్సయ్య, చింతల శ్రీనివాస్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, దేశబోయిన నరేందర్, ఒరుగంటి చంద్రశేఖర్, నాదెండ్ల రంగయ్య, చింతల శ్రీనివాస్,గడ్డం విజయ్, రవి, దేవాదానం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఐశ్వర్య ఎంపిక

*మిర్యాలగూడ, జనవరి 29 ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలోని టిజిటిడబ్ల్యు ఆర్‌జెసికి చెందిన ఎం.ఐశ్వర్య హర్యానాలో జరిగే జాతీయస్థాయిక్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ స్వరూప బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అండర్-19విభాగంలో ఈనెల ఖమ్మంలో జరిగిన పోటీల్లో ప్రతిభచూపి జాతీయ జట్టుకు ఎంపికైందన్నారు. ఈ మేరకు విద్యార్థిని అభినందించిజాతీయస్థాయిలో ప్రతిభ కనబర్చి కళాశాలకు పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అరుణ, ఫిజికల్ డైరెక్టర్‌సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలుఇప్పించండి. వెతలు తీర్చండి

*త్రిపురారం.ప్రభాతవార్త:*



గ్రామీణ ప్రాంతాలలో వలసలను నివారించి కూలీలకు ఒక పని కనిపిస్తూ సక్రమంగా వేతనాలు అందజేస్తున్న ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న తమకే మూడు నెలలుగా వేతనాలు లేవని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేర కు బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కున్ రెడ్డి విజయ కుమారికి ఏపీవో శ్యామల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ తమ పెండింగ్ వేతనాలు చెల్లింపు పై ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి వేతనాలు చెల్లింపు పై ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అనవసరమైన కొర్రీలతో తమకు వేతనాలు విడుదల చేయడం లేదన్నారు. దీంతో మా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు లక్ష్మయ్య,కళమ్మ, వెంకన్న, జానకమ్మ, నాగమణి, లలిత తదితరులున్నారు.

# వాహనదారులంతా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

**- మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ షేక్ జిలానీ**

*మెల్లచెరువు జనవరి 29 ప్రభాతవార్త*



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ప్రాంగణంలో బుధవారం జరిగిన 36వ జాతీయ రహదారి భద్రతా వారోత్స వాల ముగింపు సభలో కోదాడ మో టార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ షేక్ జిలానీ మాట్లాడుతూ వాహనదారులు ప్రతినిత్యం ప్రతి నిమిషం రోడ్డు భద్రతా నియమాలను, ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలన్నారు. అతివేగం వల్ల, నిర్లక్ష్యం వల్ల, మత్తు పదార్థాల వల్ల ప్రతినిత్యం ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిమిత వేగంతో ప్రయాణించాలని, సీటు బెల్ట్, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, వెహికల్ పర్మిట్ తప్పనిసరిగా ఉండాలని కోరారు. మత్తు పదార్థాలు వాడుతూ




మత్తుకు బానిసలై వాహ నాలు నడుపవద్దని అన్నారు. తల్లిదండ్రులు చిన్న వయసు గల వారికి వాహనములు ఇవ్వవద్దని కోరారు. ప్రమాదాలు జరగకుండా పాటించవలసిన రోడ్డు భద్రతా నియమాల గురించి సుదీర్ఘంగా వివరించారు. తొలుత సభలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమ అధికారులు ఉత్తమ్‌సింగ్, డాక్టర్ నాగేశ్వరరావు ,నరేందర్,సూర్యనారాయణ,వేణునా పరిశ్రమ అన్ని విభాగాల అధికారులు,ఉద్యోగులు,కార్మికులు,లారీల,టిప్పర్ల డ్రైవర్లు, కాలనీలో ఉన్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా భక్తులకు అన్నదానం

*నార్కట్‌పల్లి, జనవరి 29 ప్రభాతవార్త*



మోని అమావాస్య సందర్భంగా చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ నిర్వహిస్తున్న శ్రీ సోమేశ్వర పీఠం లో జయారపు రామకృష్ణ ఆధ్వర్యంలో చెర్వుగట్టు కు విచ్చేసిన భక్తులకు అన్న దాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో నార్కట్‌పల్లికి చెందిన భక్తులు సరాబు శ్రీనివాస్ దంపతులు స్వచ్ఛంగా సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల ను పరిశీలించిన అధికారులు

*మిర్యాలగూడ.జనవరి 29 ప్రభాతవార్త*



సంగారెడ్డి జిల్లాలో అంగన్వాడి కేంద్రం భవనం పెచ్చులు ఊడి పడి పోయిన ఘటన అనంతరం సమగ్ర మహిళా,శిశు సంక్షేమ శాఖ అప్రమత్తమై మిర్యాలగూడ ప్రాజెక్టు పరిధిలోని కేంద్రాలలో భవనాలు పరిశీలించాలని ఆదేశించడంతో స్థానిక అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖ. మిర్యాలగూడ అర్బన్ సి డి పి ఓ మమత లు బుధవారం పరిశీలించారు. ప్రాజెక్టు పరిధిలోని మిర్యాలగూడ మండలం హాట్యాతండా, బండా పరుపు తండా, రుద్రారం గ్రామపంచాయతీల్లోని అంగన్వాడి కేంద్రాల భవనాలను గోడలు, కప్పులను పరిశీలించారు. అదేవిధంగా కేంద్రాలలో పిల్లలకు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, ఆయాలు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల క్షేత్రస్థాయి పరిశీలన

*త్రిపురారం. ప్రభాతవార్త.*



మండలంలోని కంపాలపల్లి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల కొరకు ప్రజాపాలన గ్రామ సభలో దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్ల సర్వే ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి క్షేత్రస్థాయిలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూగ్రామంలో దరఖాస్తు చేసుకున్న 67 మంది దరఖాస్తుదారుల ఇండ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి పారదర్శకంగా అర్హుల ఎంపికకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శులు కోటి లింగయ్య, నాగరాజు, ఆది వెంకటరమణ, జూనియర్ అసిస్టెంట్ మహేష్ తదితరులున్నారు.

# పేదల పాలిటి పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి

*నార్కట్‌పల్లి, జనవరి 29 ప్రభాతవార్త*

పేదల పాలిటి పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకుని తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కొండపాకగూడెం మాజీ సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ అన్నారు.బుధవారం గ్రామానికి చెందిన దాసరి శ్రవణ్ కుమార్ భార్య సరిత కు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం కార్యాలయంలో ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు.